


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## వైఎస్ఆర్ కడప

మంగళవారం 29 ఏప్రిల్ 2025 : పేజీలు 8


- సజ్జల ఎస్టేట్‌లో 64 ఎకరాల అటవీ భూమి
- సజ్జల కుటుంబ సభ్యుల భూ బాగోతం బట్టబయలు
- త్రిసభ్య కమిటీ బృందం చేపట్టిన సర్వేలో 64 ఎకరాల అటవీ భూమి గుర్తింపు
- రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికను అందించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్
- న్యాయస్థానాన్ని ఆశ్రయించే యోచనలో సజ్జల?



# కాదని.. అవునని..!





కడప బ్యూరో- మేజర్ న్యూస్

వైసీపీ సీనియర్ నాయకుడు సజ్జల రామకృష్ణారెడ్డి భూముల ఆక్రమణపై జిల్లా యంత్రాంగం దాగుడు మూతలకు తెరదించారు. మొదట కాదని.. తరువాత అవునని, నిజమే అంటూ అధికారులు భూ ఆక్రమణపై ఒక నిర్ధారణకు వచ్చారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో సజ్జల కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున భూ అక్రమణకు పాల్పడ్డారని, అక్షరాలా 64 ఎకరాల అటవీ భూమి వారి ఆక్రమణలో ఉందని అధికారులు నిగ్గు తేల్చారు. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన త్రిసభ్య కమిటీ సభ్యుల బృందం రెండు నెలలపాటు జరిపిన సర్వేలో ఈ విషయంపై అనేక అంశాలను వెలుగులోకి తెచ్చింది. సర్వే పూర్తి కావడంతో 64 ఎకరాలు అటవీ భూమి ఉన్నట్లు రాష్ట్ర ప్రభుత్వానికి జిల్లా కలెక్టర్ నివేదిక అందజేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకే అధికారులు తదుపరి చర్యలు తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

2లో

ఈ అంశంపై సజ్జల కుటుంబ సభ్యులు హైకోర్టును ఆశ్రయించగా సమగ్ర విచారణ చేసి సరిహద్దులు గుర్తించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. అయితే మొదట ఈ భూమి మాది కాదని రెవెన్యూ - అటవీ శాఖల మధ్య వివాదం చోటుచేసుకుంది. దీంతో ప్రభుత్వ పెద్దలు సీరియస్ అయ్యారు. ఎవరిది కానప్పుడు ఆ భూమి ఎవరికి చెందుతుంది?.. దానికి సంబంధించిన రికార్డులు పరిశీలించి సమగ్ర నివేదిక ఇవ్వాలని కోరడంతో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది.


## భక్తులకు సంపూర్ణ సౌకర్యాలు కల్పించాలి




4లో

## వైభవంగాసాగిన అష్టోత్తర కలిశాభిషేకం

3లో



## సీమలో జూన్, జూలైలో ప్రధాన మంత్రి పర్యటన

టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి



8లో

## కడప డీసీసీబీ, డీసీఎంఎస్.. చైర్మన్లుగా

మంచూరి సూర్యనారాయణరెడ్డి

జయప్రకాశ్

**విధేయతకు పెద్దపీట వేసిన టీడీపీ అధిష్టానం**



కడప బ్యూరో - మేజర్‌న్యూస్ : రాష్ట్రంలోని పది జిల్లాల జిల్లా కేంద్ర సహకార బ్యాంకులకు చైర్మన్ లను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వు లు జారీ చేసింది. అందులో కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్‌గా అట్లూరి మండలానికి చెందిన మంచూరి సూర్యనారాయణ రెడ్డిని నారా చంద్రబాబు నాయుడు నియమించారు. ఆ మేరకు సోమవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. సూర్యనారాయణ రెడ్డి ని యామకం పట్ల జిల్లా టీడీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నామినేటెడ్ పోస్టుల భర్తీపై ఆచితూ చి అడుగువేస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా రెండు మూడు విడ తలు గా నామినేటెడ్ పోస్టులు భర్తీ చేసిన సీఎం తాజాగా ..మిగతా 2పేజీలో

## భావన టౌన్షిప్‌ను సర్కార్ స్వాధీనం చేసుకోవాలి

- అక్రమాలకు సహకరించిన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి
- బుద్ధ రియల్ ఎస్టేట్ మాఫియాను వెంటనే అరెస్టు చేయాలి
- ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి రవి శంకర్ రెడ్డి.



వార్త..2లో

## బి.మఠం మండలాన్ని విద్యా కేంద్రంగా తీర్చిదిద్దుతాం

- ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్
- నవోదయ స్కూల్ కు భూమి పరిశీలన
- వచ్చే విద్యా సంవత్సరం నుండి మహా గురుకులం పాఠశాల ప్రారంభిస్తాం



వార్త..2లో

## భావన టౌన్‌షిప్‌ను సర్కార్‌స్వాధీనం చేసుకోవాలి

కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్

రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ 2022లోనే, భావన టౌన్షిప్ భూములలో అక్రమాలు చోటు చేసుకున్నాయని, ఇందులో ప్రభుత్వ భూమి ఉందని, దాని విలువ సుమారు రూ.200 కోట్లకు పైగా ఉంటుందని ఆ భూమి ప్రభుత్వానికి చెందాలని గత మూడు సంవత్సరాల నుండి మండల తాసిల్దార్ నుమొదలుకొని ఆర్డీవో, డిఆర్‌ఓ, జాయింట్ కలెక్టర్, కలెక్టర్, కమిషనర్, సిటీ టౌన్ ప్లానింగ్ అధికారులు, సిసిఎల్ఏ, ముఖ్యమంత్రి వరకు అన్ని తరగతుల వారికి సుమారు 450 పేజీల పూర్తి ఆ ధారాలతో కూడిన పుస్తకాన్ని అందించామని సుదీర్ఘమైన పోరాటానికి నేడు మేలైన ఫలితాలు వచ్చాయని, నాడు ఆర్‌సిపి చెప్పిన మాటనే నేడు ప్రభుత్వ అధికారులు నిజమని తేల్చడం, నిజాయితీకి నిలువుటద్దమని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి తెలిపారు. సోమవారం ప్రెస్‌క్లబ్ నందు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ. రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ పోరాట ఫలితంగా చింతకొమ్మ దిన్నె మూల వంక పొలంలోని 692/1ఏ,1,బి,2, 718 /2, 719/1,3, 720/1,2, మొదలైన సర్వే నెంబర్లలో18.5 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని ప్రభుత్వ అధికారులు నిర్ధారించారని దీని విలువ సుమారు రూ.200 కోట్లకు పైబడి ఉంటుందని, వందల కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ సంపదను కాపాడిన ఘనత ఆర్‌సిపి కే దక్కు తుందని ఆయన తెలిపారు. వందల కోట్ల రూపాయల ప్రభుత్వ ఆస్తిని చెర పట్టిన నాటి ప్రభుత్వ అధికారులు సీకే దిన్నె ఎమ్మార్వో మహేశ్వర్ రెడ్డి, సీకే దిన్నె ఎస్సై రాజారాజేశ్వర్ రెడ్డి, కలెక్టర్ హరికిరణ్ వీరికి సహకరించిన తదితర అధికా రులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, ఆనాటి అధికార పార్టీ అండతో ప్రభు త్వ ఉద్యోగులతో తప్పుడు పత్రాలు సృష్టించి అక్రమాలు చేయించిన మాజీ కమ లాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి, ఆయన అనుచరులైన గుమ్మ రాజేందర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, మొదలైన అక్రమ దారులను చట్టపరంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. మూలవంక, ఊటుకూరు రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో మరో నాలుగైదు వందల ఎకరాలు ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అయినదని రానున్న రోజుల్లో వాటిపై కూడా పూర్తి ఆధారాలతో మరొక సుదీర్ఘ పోరాటానికి ఆర్‌సిపి సన్నద్ధం అవుతుందని తెలిపారు. రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ చేపట్టిన అవినీతిపై పోరా టం విజయం సాధించిందని, ఈ విజయానికి సహకరించిన నాటి ప్రతిపక్షం నేటి అధికార కూటమి పార్టీ, సిపిఐ, కాంగ్రెస్, జనతాదళ్, బీఎస్పీ, ఇతర పార్టీలు, ప్రజా సంఘాలు ఈనాడు, ఏబీఎన్ మీడియా మిత్రులు ప్రతినిధులు ప్రత్యక్షంగా పరో క్షంగా మాకు వెన్నుదండగా నిలిచాయని వారందరికీ పేరుపేరునా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆర్డియు రాష్ట్ర కార్యదర్శి సిద్దిరామయ్య, ఆర్‌సిపి నగర కార్యదర్శి మక్బూల్ బాషా, కార్యదర్శి వర్గ సభ్యులు మదగలం ప్రసాద్, చావల సుబ్బరాయుడు, రమేష్, విజయ్ కుమార్, మునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కడప డీసీసీబీ, డీసీఎంఎస్ ఛైర్మన్లుగా మంచూరి సూర్యనారాయణరెడ్డి, జయప్రకాశ్

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలోని పది జిల్లాలకు డీసీసీబీ ఛైర్మన్లను ప్రకటించారు. అందులో కడప డీసీసీ బ్యాంక్ ఛైర్మన్‌గా బద్వేలు నియోజకవర్గం అట్లూరు మండలానికి చెందిన మంచూరి సూర్యనారాయణ రెడ్డిని నియమించారు. నియోజకవర్గంలో టిడిపి అభివృద్ధికి, బలోపేతానికి ఆయన తీవ్రంగా కృషి చేస్తూ వచ్చారు. ఆయన పనితీరును గుర్తించిన అధిష్ఠానం కీలకమైన కడప డీసీసీబీ ఛైర్మన్ పదవిని కట్టబెట్టారు. అదేవిధంగా శ్రీకాకుళం డీసీసీబీ ఛైర్మన్‌గా శివ్వల సూర్యనారాయణ(టీడీపీ), విశాఖ డీసీసీబీ ఛైర్మన్‌గా కోన తాతారావు(జనసేన), విజయనగరం డీసీసీబీ ఛైర్మన్‌గా కిమిడి నాగార్జున (టీడీపీ), గుంటూరు డీసీసీబీ ఛైర్మన్‌గా మాకినేని మల్లికార్జునరావు(టీడీపీ), కృష్ణా డీసీసీబీ ఛైర్మన్‌గా నెట్టెం రఘురామ్(టీడీపీ), నెల్లూరు డీసీసీబీ ఛైర్మన్?గా ధనుంజయరెడ్డి(టీడీపీ), చిత్తూరు డీసీసీబీ ఛైర్మన్‌గా అమాస రాజశేఖర్ రెడ్డి(టీడీపీ), అనంతపురం డీసీసీబీ ఛైర్మన్?గా కేశవరెడ్డి(టీడీపీ), కర్నూలు డీసీసీబీ ఛైర్మన్‌గా డి.విష్ణువర్ధన్ రెడ్డి(టీడీపీ)ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం పది జిల్లాలకు సంబంధించి ఛైర్మన్‌లను ప్రకటించగా అందులో తొమ్మిది స్థానాలకు టీడీపీ నేతల పేర్లు ప్రకటించగా, ఒకటి జనసేనకు కట్టబెట్టారు. కాగా, కడప డీసీసీ బ్యాంక్ ఛైర్మన్‌గా మంచూరి సూర్యనారాయణ రెడ్డి నియామకం పట్ల జిల్లా టీడీపీ నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా తనను నియమించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌తో పాటు సహకరించిన జిల్లా టిడిపి నేతలకు సూర్యనారాయణ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**కడప డీసీఎంఎస్ ఛైర్మన్‌గా జయప్రకాశ్..**

అదేవిధంగా డీసీఎంఎస్ ఛైర్మన్ లను కూడా ప్రభుత్వం నియమించింది. కడప డీసీఎంఎస్ ఛైర్మన్‌గా రైల్వే కోడూరుకు చెందిన యర్రగుండ్ల జయప్రకాశ్(టీడీపీ)ను సీఎం చంద్రబాబు ప్రకటించారు. అదేవిధంగా శ్రీకాకుళం డీసీఎంఎస్ ఛైర్మన్?గా అవినాష్ చౌదరి(టీడీపీ), విశాఖ డీసీఎంఎస్ ఛైర్మన్‌గా కొట్ని బాలాజీ(టీడీపీ), విజయనగరం డీసీఎంఎస్ ఛైర్మన్‌గా గొంప కృష్ణ(టీడీపీ), గుంటూరు డీసీఎంఎస్ ఛైర్మన్‌గా వడ్రాణం హరిబాబు(టీడీపీ), కృష్ణా డీసీఎంఎస్ ఛైర్మన్‌గా బండి రామకృష్ణ(జనసేన), నెల్లూరు డీసీఎంఎస్ ఛైర్మన్?గా గొనుగోడు నాగేశ్వరరావు(టీడీపీ), చిత్తూరు డీసీఎంఎస్ ఛైర్మన్‌గా సుబ్రమణ్యంనాయుడు(టీడీపీ), అనంతపురం డీసీఎంఎస్ ఛైర్మన్‌గా నెట్టెం వెంకటేశ్వర్లు(టీడీపీ), కర్నూలు డీసీఎంఎస్ ఛైర్మన్‌గా జి.నాగేశ్వర యాదవ్ (టీడీపీ)లను ప్రభుత్వం నియమించింది. కడప డీసీఎంఎస్ ఛైర్మన్ గా రైల్వే కోడూరుకు చెందిన యర్రగుండ్ల జయప్రకాశ్ ను ప్రభుత్వం నియమించింది. ఈయన నియామకం పట్ల ఉమ్మడి జిల్లా టిడిపి నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. డీసీసీ బ్యాంకు ఛైర్మన్, డీసీఎంఎస్ ఛైర్మన్ ల పదవులు పార్టీ అభివృద్ధి కోసం కష్టపడిన వారికి దక్కాయని టిడిపి నేతలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. విధేయతకు అధిష్ఠానం పెద్దపీట వేసిందని చెబుతున్నారు.

# కాదని..అవునని!

కడప బ్యూరో- మేజర్ న్యూస్

జిల్లాలోని సీకే దిన్నె మండలంలో సజ్జల రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులకు చెందిన సజ్జల ఎస్టేట్‌లో అటవీ భూములు ఆక్రమించారని అటవీ, రెవెన్యూ అధికారులు తేల్చారు. ప్రభుత్వ భూములు మాత్రమే కాకుండా ప్రైవేటు, డీకేటీ పట్టా భూములు సైతం కబ్జా చేసినట్లు బాధితులు ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. సజ్జల దివాకర్ రెడ్డి, సజ్జల జనార్దన్ రెడ్డి, సజ్జల సందీప్ రెడ్డి కుటుంబ సభ్యుల పేరుతో 146 ఎకరాల పట్టా భూమి రిజిస్ట్రేషన్ జరిగింది. వీటిలో సజ్జల సందీప్ రెడ్డి పేరు మీద 71.49 ఎకరాలు, సజ్జల జనార్దన్ రెడ్డి పేరుతో 18.85 ఎకరాలు, నర్రెడ్డి బాగిరెడ్డి పేరు మీద 19.22 ఎకరాలు, వై.సత్య సందీప్ రెడ్డి 21.46 ఎకరాలు, సజ్జల విజయ కుమారి పేరుతో 7.30 ఎకరాలు ఉంది. ఇంకా కుటుంబ సభ్యుల పేరుతో రిజిస్ట్రేషన్ జరిగాయి. సీకే దిన్నె మండల పరిధిలోని మద్దిమడుగు ప్రాంతంలో సర్వే నంబర్ 1629 లో ఇంచుమించు 11 వేల ఎకరాల అటవీ భూమి ఉంది. ఈ భూమికి సంబంధించిన 64 ఎకరాలను సజ్జల కుటుంబ సభ్యులు ఆక్రమించుకున్నట్లు అధికారుల సర్వేలో వెల్లడైంది. గతంలో కడప డీఎఫ్ఓ గా పనిచేసిన అధికారిపై ఒత్తిడి తెచ్చి వైసీపీ హయాంలో అటవీ భూములను సక్రమం చేసుకున్నట్లు తెలిసింది. ఈ భూములపై దాదాపు రెండు నెలల నుంచి లెక్కతేలక పోవడంతో ఇటీవల రెవెన్యూ అధికారులు సజ్జల ఎస్టేట్‌లో 55 ఎకరాల అటవీ భూమి ఉందని గుర్తించారు. ఈ అంశంపై సజ్జల కుటుంబ సభ్యులు హైకోర్టును ఆశ్రయించగా సమగ్ర విచారణ చేసి సరిహద్దులు గుర్తించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. అయితే మొదట ఈ భూమి మాది కాదని రెవెన్యూ - అటవీ శాఖల మధ్య వివాదం చోటు చేసుకుంది. దీంతో ప్రభుత్వ పెద్దలు సీరియస్ అయ్యారు. ఎవరిది కానప్పుడు ఆ భూమి ఎవరికి చెందుతుంది?.. దానికి సంబంధించిన రికార్డులు పరిశీలించి సమగ్ర నివేదిక ఇవ్వాలని కోరడంతో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా రెవెన్యూ, అటవీశాఖ, ల్యాండ్ సర్వే ఆఫ్ ఇండియా అధికారుల బృందంతో కమిటీని వేసింది. త్రిసభ్య కమిటీ అధికారుల బృందం సజ్జల ఎస్టేట్ లోకి వెళ్లి రెండు నెలల పాటు సర్వే చేపట్టారు. జేసీ అదితిసింగ్, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, సీకే దిన్నె తహశీల్దార్ నాగేశ్వర్రావు, బద్వేలు సబ్ డీఎఫ్ఓ స్వామి వివేకానంద, ఎఫ్ఆర్వో ప్రసాద్, ల్యాండ్ సర్వే అధికారి మురళీకృష్ణ, తదితర అధికారుల బృందం సర్వేను నిర్వహించింది.రెవెన్యూ, అటవీ భూముల మ్యాపులు దగ్గర పెట్టుకుని సర్వే నిర్వహించారు. సరిహద్దు రాళ్లను గుర్తించారు. సజ్జల ఎస్టేట్ భూములకు కంచె ఏర్పాటు చేసుకున్నారు. ఇది అటవీశాఖ నిబంధనలకు విరుద్ధమని అధికారులు అంటున్నారు. త్రిసభ్య కమిటీ చేసిన సర్వే పూర్తి కావడంతో నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందజేశారు. గతంలో ప్రాథమికంగా గుర్తించిన 55 ఎకరాలు కాకుండా 64 ఎకరాలు ఆక్రమణకు గురైందని తేలింది. జిల్లా కలెక్టర్ శ్రీధర్ పూర్తిగా పరిశీలించి సజ్జల కుటుంబ సభ్యుల ఎస్టేట్ లో 64 ఎకరాల అటవీ భూమి ఆక్రమణకు గురైందని తేల్చారు. ఈ మేరకు సమగ్ర నివేదికను జిల్లా కలెక్టర్ నాలుగు రోజుల క్రితం రాష్ట్ర ప్రభుత్వానికి పంపారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు అధికారులు దీనిపై తదుపరి నిర్ణయం తీసుకోనున్నారు.

**న్యాయస్థానాన్ని ఆశ్రయించనున్న సజ్జల?..**

కాగా, జిల్లా కలెక్టర్ ప్రభుత్వానికి పంపిన నివేదికపై వైసీపీ నాయకుడు సజ్జల న్యాయస్థానాన్ని ఆశ్రయించనున్నట్లు సమాచారం. అయితే ఇప్పటి వరకు భూముల స్వాధీనం తదితర అంశాలపై సజ్జల కుటుంబ సభ్యులకు ఎటువంటి నోటీసులు అందలేదని తెలుస్తోంది. నోటీసులు అందుకున్న తరువాత సజ్జల న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తారని ఆయన సన్నిహితులు చెబుతున్నారు. మొదట ఎటువంటి ఆక్రమణలు లేవని చెప్పిన అధికారులు తరువాత ప్రభుత్వ ఒత్తిడి మేరకే అటవీశాఖ హద్దులు సైతం మార్పు చేసి ఆక్రమణ జరిగినట్లు చూపుతున్నారని సజ్జల కుటుంబ సభ్యుల ప్రధాన ఆరోపణగా తెలుస్తోంది. ఏది ఏమైనప్పటికీ ప్రభుత్వం ఈభూమల ఆక్రమణకు సంబంధించి ఎటువంటి చర్యలు తీసుకుంటుందో అంతు చిక్కడం లేదు.

## బి.మఠం మండలాన్ని విద్యా కేంద్రంగా తీర్చిదిద్దుతాం

బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్ : బ్రహ్మంగారి మఠం మండలాన్ని రానున్న రోజుల్లో విద్యా కేంద్రంగా తీర్చిదిద్దుతామని మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సపరిశీలించారు పేర్కొన్నారు సోమవారం ఆయన మండలంలో పర్యటించి నూతనంగా బ్రహ్మంగారి మఠం మండలానికి మంజూరైన నవోదయ పాఠశాల నిర్మాణం కొరకు భూమిని ఆర్డిఓ చంద్రమౌళి రెవెన్యూ సిబ్బందితో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రహ్మంగారిమఠం మండలాన్ని పర్యాటక రంగం గానే కాకుండా విద్యారంగ కేంద్రంగా అభివృద్ధి చేయడమే తమ కూటమి ప్రభుత్వ ధ్యేయమని అందుకుగాను తాము నిరంతరం కృషి చేస్తున్నామని అందులో భాగంగా జిల్లాకు కేటాయించిన నవోదయ పాఠశాలను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను కలిసి విన్నవించి బ్రహ్మంగారిమఠం మండలం వెనుకబడిన ప్రాంతమని ఇక్కడ చాలామంది నిరుపేదలు ఉన్నారని విద్యను అభ్యసించుటకు అవకాశం కల్పిస్తే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని విన్నవించగా వారు సహృదయంతో మన మండలానికి నవోదయ విద్యా కేంద్రాన్ని కేటాయించడం జరిగిందని ఇది మండల ప్రజలంతా కూడా హర్షించదగ్గ విషయమని అంతేకాకుండా గతంలో 2015-16 సంవత్సరంలో తమ ప్రభుత్వం ఉన్నప్పుడు ఈ మండలంలో ఎస్సీలు అధికంగా ఉన్నారని కనుక అంబేద్కర్ మహా గురుకులం పాఠశాలను ఇక్కడ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో మాట్లాడి పట్టుబట్టి ఈ ప్రాంతానికి తీసుకొచ్చి తోట్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేశామని అందులో 10 శాతం మాత్రమే పనులు పెండింగ్ ఉన్నాయని వాటిని కూడా ఈ మాసంలో పూర్తిచేసి వచ్చే విద్యా సంవత్సరం నుండి ఇక్కడ తరగతులు ప్రారంభించేందుకు ప్రభుత్వం నుండి అన్ని అనుమతులుతో అంబేద్కర్ మహా గురుకులంలో తరగతులు ప్రారంభిస్తామని త్వరలో నవోదయ పాఠశాల తల పరిశీలన పూర్తికాగానే పనులను కూడా ప్రారంభిస్తామని వీలైనంత త్వరగా పనులు పూర్తి చేసి వచ్చే విద్యా సంవత్సరం నుండి నవోదయ పాఠశాల ప్రారంభానికి కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో చంద్రమౌళి,తాసిల్దార్ దామోదర్ రెడ్డి,సాంఘిక సంక్షేమ శాఖ డిసిఓ ఉష్శ్రీ ప్రిన్సిపల్ ఉమామహేశ్వర్,తెదేపా పార్టీ మండల అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, తెదేపా యస్ ఆర్ శ్రీనివాసుల రెడ్డి,పోలి రెడ్డి, మండల ఉపాధ్యక్షులు శీలం నరసింహ గౌడ్, సాంబశివారెడ్డి,మండల తెలుగు యువత ఉపాధ్యక్షుడు యత్తపు ఈశ్వర్ రెడ్డి,పూజశివ, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## విధేయతకు దక్కిన పదవి

**టిడిపి పార్టీకి 30 ఏళ్లకు పైగా విశేష సేవలు**

**కడప డిసిసిబి ఛైర్మన్‌గా - మంచూరి సూర్యనారాయణ రెడ్డి**

**అట్లూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సోమవారం డిసిసిబి, డిసిఎం ఎస్ ఛైర్మన్ లను ప్రకటించింది అందులో భాగంగా కడప డిసిసిబి ఛైర్మన్ గా ప్రముఖ క్లాస్ వన్ రైల్వే కాంట్రాక్టర్ బద్వేల్ నియోజకవర్గ టిడిపి సీనియర్ నాయకుడు మంచూరి సూర్యనారాయణ రెడ్డి ని ప్రకటించడంతో నియోజకవర్గ వ్యాప్తంగా టిడిపి నాయకులు కార్యకర్తలు బాణ సంచాలు పేల్చి స్వీట్లు పంచిపెట్టుకొని సంబరాలు చేసుకున్నారు సూర్యనారాయణ రెడ్డి సామాన్య రైతు కుటుంబంలో పుట్టిన ఆయన ఇంజనీరింగ్ విద్యను అభ్యసించి స్వశక్తితో క్లాస్ వన్ రైల్వే కాంట్రాక్టర్‌గా ఎదిగిన ఆయన ఎంతోమందికి ఉపాధిని కల్పిస్తూ ప్రజాసేవ చేయాలనే ఉద్దేశంతో రాజకీయంలోకి ప్రవేశించి తెలుగుదేశం పార్టీలో చేరిన ఆయన 30 ఏళ్లకు పైగా టిడిపి పార్టీకి అహర్నిశలు కష్టపడుతూ విశేష సేవలను అందిస్తున్నారు 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి భారీ మెజార్టీతో టిడిపి చరిత్రలో ఎన్నడూ లేనటువంటి విధంగా భారీ విజయాన్ని నమోదు చేసి ముఖ్యమంత్రి గా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేశారు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి యువ నాయకుడు నారా లోకేష్ లు పార్టీ కోసం అహర్నిశలు పనిచేసిన నాయకులకు కార్యకర్తలకు పదవులు ఇచ్చి న్యాయం చేస్తామని చెప్పడమే కాకుండా ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ వస్తున్నారు. ఆ నేపథ్యంలో మంచూరి సూర్యనారాయణ రెడ్డి టిడిపి పార్టీకి చేసిన విశేష సేవలను గుర్తుంచుకొని అధిష్టానం ఆయనకు డిసిసిబి ఛైర్మన్ పదవిని ఇచ్చింది ఈయన పేరు ఈ మధ్యకాలంలో బద్వేల్ నియోజకవర్గ వ్యాప్తంగా వినిపిస్తూ వస్తోంది పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి ఆయన బద్వేల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే విజ యమ్మ, టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డిల ఆధ్వ ర్యంలో సూర్యనారాయణ రెడ్డి పనిచేస్తూ ఆయ నకు అప్పజెప్పిన పనిని సమర్ధవంతంగా పూర్తి చేసిన ఘనత ఆయనకు ఉంది బద్వేల్ నియో జకవర్గంలోని అట్లూరు మండలం వేములూరు గ్రామానికి చెందిన సూర్యనారాయణ రెడ్డి రాజ కీయ ఆరంగేట్రం చేసిన తర్వాత నియోజకవర్గ వ్యాప్తంగా ఎంతోమంది పేద ప్రజలకి సాయాన్ని అందిస్తూ వస్తున్నారు ని యోజకవర్గ వ్యాప్తంగా పలు గ్రామాలలో నిర్మించుకుంటున్నటువంటి గు డులకు పిల్లలు చదువుకునే బడులలో మెరుగైన వసతుల కోసం ఆర్థిక సా యాన్ని అందించారు అనారోగ్య కారణంగా ఇబ్బంది పడుతున్న వారికి ఆపన హస్తమై నిలిచారు. ఆయన చేసే సామాజిక సేవా కార్యక్రమాలు ఆయన ప్రజ లలో మమేకమై ఉండే విధానం పార్టీ పట్ల ఆయనకున్న నిబద్ధత అంకిత భావం సంపాదించిన దానిలో ఎంతోకొంత సమాజానికి సేవ చేయాలి అనే ఉద్దేశంతో ఎంతోమందికి ఉపాధిని కల్పిస్తూ నియోజకవర్గ వ్యాప్తంగా మంచి మంచి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తున్నారు టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గంలో అత్యధికంగా సభ్యత్వ నమోదు చేయించిన ఘనత కూడా ఆయనకే దక్కింది. కడప డిసిసిబి ఛైర్మన్ పదవి రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నా పదవికి సహకరించిన బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలుపుతూ జిల్లాలో ఉన్నటువంటి రైతాంగానికి న్యాయం చేస్తానని పేర్కొన్నారు



# అర్జీల పట్ల అధికారులు సత్వరమే స్పందించాలి

## డిఆర్వో విశ్వేశ్వర నాయుడు



కడప, మేజర్‌న్యూస్: ప్రజాసమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన స్పందించి.. నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలని జిల్లా రెవెన్యూ విశ్వేశ్వర నాయుడు అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.సోమవారం సభాభవన్‌లో ఏర్పాటు చేసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్)లో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు డిప్యూటీ కలెక్టర్లలతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను నాణ్యతతో పరిష్కార నివేదికలు పంపాలన్నారు. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయికి స్వయంగావెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు శ్రీనివాసులు, వెంకటపతి, జెడ్పి సీఈవో ఓబులమ్మ, మెప్మా పీడి కిరణ్ కుమార్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లింగారెడ్డి పల్లె గ్రామపంచాయతీలో సమస్యలను వెంటనే పరిష్కరించండి



కలసపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని లింగారెడ్డిపల్లి గ్రామ పంచాయతీలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని హృదయ పేట గ్రామ తెలుగుదేశం పార్టీ యువకులు సర్పంచు. భర్తను మరియు పంచాయతీ సెక్రెటరీనీ నిలదీసి అడిగారు. ఎస్సీ కాలనీలో ముఖ్యంగా ఇంటింటికి వచ్చే పైపు లీకేజీ వల్ల ఆయా ఇండ్ల వద్ద నీరు ఎక్కువ మోతాదులో నిలువ కావడంతో ఈగలు దోమలు ఎక్కువై అనారోగ్యాలకు కారణమవుతున్నాయని, గ్రామస్తులు తెలియజేస్తున్నారు. ఈ విషయంపై పలుమార్లు పంచాయతీ సెక్రెటరీ దృష్టికి తీసుకుపోగా, చేస్తామని అంటారే కాని తరువాత పట్టించుకోరని అన్నారు. ముఖ్యంగా ఓవర్ హెడ్ ట్యాంకు వద్ద నుండి వచ్చే నీరు గ్రామంలో కరెంటు ఉన్నంతవరకు మోటర్ ఆడుతూనే ఉంటుంది. ఇలా ఆడటం వల్ల వాటర్ అంత వృధా అయిపోతుంది. అలా కాకుండా ఉండాలంటే గ్రామంలో, ఖచ్చితమైన సమయానికి నీటిని వదిలేందుకు ఆఫ్ చేసేందుకు వ్యక్తి అవసరమని వారు సర్పంచ్ భర్తతో అన్నారు. అలాగే వీధి దీపాలు కర్ణం వారి పల్లెలో కూడా లేవని వెంటనే ఏర్పాటు చేయాలని చెప్పారు. హ్యాండ్ పంప్ బోరింగ్ చెడిపోయి సంవత్సరం రోజులైనా పట్టించుకోవడంలేదని బోరింగ్కు కావలసిన మెటీరియల్ తీసుకొని వచ్చి రిపేర్ చేసి ప్రజల దాహార్తిని తీర్చాలని అన్నారు. అలాగే పశువులకు తొట్లు ఏర్పాటు చేయాలని తెలిపారు.. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ రేణుక, గ్రామ ప్రజలు బాబు, బాలుడు, ఆనందరావు, విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ శ్రామికులపై తేనెటీగల దాడి

రాజుపాళెం, మేజర్‌న్యూస్: గ్రామీణ ఉపాధి హామీ పథకం శ్రామికులపై తేనెటీగల దాడి సంఘటన సోమవారం చోటుచేసుకుంది సోమాపురం గ్రామ సమీపంలోని మడువంకలో ఉపాధి హామీ పథకం పనులు నిర్వహిస్తుండగా అక్కడే జమ్ములో దాగి ఉన్న తేనెటీగలు శ్రామికులపై దాడి చేశాయి ఒకసారిగా తేనెటీగల దాడి నుంచి తప్పించుకునేందుకు పరుగులు పెట్టారు అయినా వారిని తేనెటీగలు వదల్లేదు చాలామంది పైతేనెటీగలు దాడి చేయడంతో మండల కేంద్రమైన రాజుపాళెంలోని ప్రాథమిక వైద్య కేంద్రంలో చికిత్సలు చేయించుకున్నారు సుమారుగా 25 మంది శ్రామికులపై తేనెటీగలు దాడి చేసినట్లు సమాచారం కొంతమంది ప్రొద్దుటూరులోని ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు పెద్ద తేనెటీగలు కావడంతో వాటి కాటు వల్ల ప్రమాదకరంగా మారుతుందని శ్రామికులు ఆందోళన చెందారు.

# ఘనంగా కొండ కోనేరు గంగమ్మ మూడవ వార్షికోత్సవం



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని రింగ్ రోడ్డు మ్యాక్ బిల్డింగ్ వద్ద ఉన్న కొండ కోనేరు గంగమ్మ ఆలయ మూడో వార్షికోత్సవం ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మూడవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని అమ్మవారికి ఉదయాస్తమాన పంచామృతాభిషేకం కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాల అనంతరం అమ్మవారు ప్రత్యేక అలంకారంలో దర్శనమిచ్చారు ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు చలపతి మాట్లాడుతూ కొండ కోనేరు గంగమ్మ తల్లి ఆలయ మూడవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని, వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించడం జరిగిందని, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం సాయంకాల సమయాన మేల వాయిద్యాల మధ్య కోలాటాలతో గ్రామోత్సవం అత్యంత శోభాయ మానంగా నిర్వహించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వ్యక్తి మృతి



పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందులలోని ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఆదివారం రాత్రి పట్టణంలోని గరండాల్ బ్రిడ్జి వద్ద పడి ఉన్న వ్యక్తిని రాత్రి విధులు నిర్వహిస్తున్న పోలీసులు చికిత్స నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. అయితే ఆ వ్యక్తి సోమవారం ఉదయం చికిత్స పొందుతూ మృతి చెందాడు. అతడిని ఎవరైనా గుర్తిస్తే సమాచారం ఇవ్వాలని పోలీసులు తెలిపారు.

# వేసవి విజ్ఞాన శిబిరం ప్రారంభం



చాపాడు, మేజర్‌న్యూస్ : చాపాడు శాఖా గ్రంథాలయంలో సోమవారం మొదటిరోజు వేసవి విజ్ఞాన శిబిరంను ఘనంగా ప్రారంభించారు. అనంతరం చాపాడు పంచాయతీ కార్యదర్శి జానకిరాం మాట్లాడుతూ ఈ వేసవి విజ్ఞాన శిబిరాలు విద్యార్థులకోసమని,ఇది మంచి అవకాశమని ఈ వేసవి సెలవులలో ప్రతి విద్యార్థిని గ్రంథాలయానికి వచ్చి పుస్తకాల కథలు చదవడం ద్వారా జనరల్ నాలెడ్జి పెరుగుతుందని అలాగే అన్ని విషయాలు తెలుసుకుంటారని అన్నారు. కావున విద్యార్థిని విద్యార్థులు అందరు విజ్ఞాన వేసవి శిభిరాలాల్లో పాల్గొనాలని అన్నారు. ఈ వేసవి విజ్ఞాన శిబిరాలు జూన్ 6వ తేది 2025 వరకు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఆఫీసర్ శ్రీధర్, ఉపాధి ఉద్యోగులు 32 మంది విద్యార్థిని/విద్యార్థులు గ్రంథాలయ శాఖ అధికారి జె.శివ శంకర్ రెడ్డి మరియు ఏ.నక్కల దిన్నే బీడీసీ రవిశంకర్ రెడ్డి మరియు పాఠకులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం పనులు పరిశీలన



రాజుపాళెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కొర్రపాడు గ్రామం చెరువుకట్ట వద్ద జరుగుతున్న మాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను ఆ గ్రామ సర్పంచ్ ధని రెడ్డిశ్రీనివాసుల రెడ్డి సోమవారం పరిశీలించారు అక్కడ పనులు చేస్తున్న శ్రామికులతో వేతనం, సదుపాయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని పని ప్రదేశంలో తాగునీరు శ్రామికులు సేద తీరేందుకు ఏర్పాట్లను చేయాలని ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ మాధవికి సూచించారు సకాలంలో వేతనాలు చెల్లించాలన్నారు

# అటవీని కాపాడుకోవడం అందరి బాధ్యత

## సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.శ్రీనివాసులు



కలసపాడు,మేజర్‌న్యూస్: కలసపాడు మండలంలోని చెన్నుపల్లె, గోపవరం పల్లె,,గ్రామాల పరిధిలోని అటవీ ప్రాంతంలో పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు ఆదేశాల మేరకు కలసపాడు సబ్ ఇన్స్పెక్టర్ తిమోతి ఆధ్వర్యంలో సోమవారం కార్బన్ అండ్ సెర్చ్ఆపరేషన్ కార్యక్రమాన్ని కలసపాడు మండలం చెన్నుపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని అటవీ ప్రాంతంలో ఎస్సై తిమోతి పోలీస్ సిబ్బందితో కలిసి అటవీ ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం గ్రామంలో ప్రజలతో పోరుమామిళ్ల ఎస్సై కొండారెడ్డి, కాశినాయన ఎస్ఐ, కలసపాడు ఎస్ఐ తిమోతిలు మాట్లాడుతూ కొత్త వ్యక్తి ఎవరైనా కనపడితే వారి సమాచారాన్ని వెంటనే అధికారులకు తెలియ జేయాలని మారణాయుదాలు ఉపయోగించిన పేద బడుగు వర్గాల ప్రజలను అటవీ ప్రాంతంలోసంచేరించటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని నాటుసారా ,గంజాయి,బ్రాందీ విస్కీల ను ఎక్కడంటే అక్కడ సేవించడం, ప్రజల పట్ల మహిళల పై అసభ్యంగామాట్లాడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూజాగ్రత్తగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. మద్యం సేవించేవారు ప్రధాన కూడళ్లలోను గ్రామము లోని ప్రధాన సెంటర్‌లలో ప్రజల మధ్య దేవాలయాల వద్ద బస్సు సెంటర్ వద్ద త్రాగుడు ఘర్షణలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు పోరుమామిళ్ల ఎస్సై కొండారెడ్డి . కాశి నాయన ఎస్సై వెంకట సుబ్బయ్య కలసపాడు కాశి నాయన పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు. కొత్త వ్యక్తులు ఎవరైనా గ్రామంలో కనపడితే వెంటనే మా దృష్టికి తీసుకురావాలని అవాంఛనీయ సంఘటనలకు పాల్పడే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల కలసపాడు కాశినాయన పోలీసు సిబ్బంది గోపవరం పల్లె చెన్నుపల్లె గ్రామాల ప్రజలు యువకులు పాల్గొన్నారు.

# ప్రభావవంతమైన తరగతి గదికి కమ్యూనికేషన్ ప్రధానం

## వైవీయూ వీసీ ఆచార్య అల్లం శ్రీనివాసరావు



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ : అంగ్ల భాషలో చక్కటి కమ్యూనికేషన్ నైపుణ్యాలతో అధ్యాపకులు తరగతులను ప్రభావవంతంగా నిర్వహించ గలరని విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాస రావు అన్నారు. ఎఫెక్టివ్ క్లాస్ కమ్యూనికేషన్ ఫర్: టీచింగ్ కమ్యూనిటీ' అం శంపై అంతర్జాల సదస్సు సోమవారం విశ్వవిద్యాలయంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన వై.వి..యు . ఉపకులపతి ఆచార్య శ్రీనివాసరావు మాట్లాడుతూ సబ్జెక్టు నాలెడ్జి లోతైన పరిశోధన జ్ఞానం, ఆంగ్లంలో చక్కటి భావవ్యక్తీకరణ నేటి గురువులకు అవసరమన్నారు. నాలెడ్జ్ షేరింగ్ కు, స్వీకరణకు ఉపయోగపడుతుందన్నారు. కీలక ఉపన్యాసకులు గా హాజరైన ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజ్ యూనివర్సిటీ ప్రొఫెసర్ కే వెంకటరెడ్డి ని వీసీ అభినందించారు. వై వి యు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్ రఘునాథరెడ్డి మాట్లాడుతూ ఆంగ్ల భాషలో భావవ్యక్తీకరణ విస్తృత అవకాశాలు కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ఏ రామచంద్ర రెడ్డి, సహ ఆచార్యులు డాక్టర్ టి. చంద్రశేఖర్, డాక్టర్ జ యంత్ కశ్యప్, ఆచార్య రియాజున్నీసా, ప్రజా సంబంధాల విభాగ సంచా లకులు డాక్టర్ పి.సరిత, డాక్టర్ అను ప్రసన్న అధ్యాపకులు విద్యార్థులు స్కాలర్లు పాల్గొన్నారు.

# వైభవంగా సాగిన అష్టోత్తర కలిశాభిషేకం

## పురషాన్ మృగ యాళీ వాహనంపై ఊరేగిన స్వామి వార్లు

వల్లూరు,మేజర్‌న్యూస్:వివిధ పూజా కార్యక్రమాలు హెూమాలు పుష్పగిరి బ్రహ్మోత్సవాల్లో యధావిధిగా కొనసాగుతున్నాయి సోమవారం 108 కలశాలతో అష్టోత్తర పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు నదీ జలాల ను కళాశాలలో నింపి ఆలయంలో చిన్న చిన్న పొరపాట్లు ఏవైనా దోషాలు జరిగింటే వాటి నివారణకు ఈ కలశ పూజలు అర్చక స్వాములు నిర్వహించారు యాగశాల పూజ హెూమాలు వైభవంగా సాగుతున్నాయి రాత్రి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి యాళీవాహనంపై గ్రామోత్సవంలో భక్తులకు దర్శనం ఇచ్చారు శ్రీ కామాక్షి సమేత వైద్యనాధేశ్వర స్వామి ఉత్సవమూర్తులతో పురషాన్ మృగ వాహన సేవ నిర్వహించారు ప్రతిరోజు ఒక్కో విశేష అలంకరణలతో స్వామి వార్లుఘనంగా పూజలు అందుకుంటున్నారు పుష్పగిరి పుణ్యక్షేత్రం విద్యుత్తు కాంతులతో విరాజిల్లుతూ బ్రహ్మోత్సవాలసందడి కొనసాగుతోంది..

## టిడిపి కార్యకర్త కుటుంబానికి సభ్యత్వ నమోదు బీమాచెక్కు అందజేసిన భూపేష్ రెడ్డి



**జమ్మలమడుగు, మేజర్‌న్యూస్:** జమ్మలమడుగు నియోజక వర్గంలోని పెద్దముడియం మండలం సుద్దపల్లి గ్రామానికి చెందిన దమరుకుల అనూష ఇటీవల ప్రమాదవశాత్తు మరణించడం జరిగిందని, ఈమె తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు చేయించుకున్నట్లు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా భూపేష్ రెడ్డి మాట్లాడుతూ ఈ సభ్యత్వం ముఖ్య ఉద్దేశం ఏమిటంటే ప్రమాదవశాత్తు చనిపోయిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కుటుంబానికి ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్ర బాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు ఇన్సూరెన్స్ కంపెనీవారితో మాట్లాడి గతంలో రూ.2 లక్షల ఉన్నటువంటి బీమాను రూ.5 లక్షలకు పెంచడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే ఈరోజు అనూష భర్త సుమన్ కుతెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపేష్ సుబ్బరామి రెడ్డి చేతుల మీదుగా 5 లక్షల రూపాయల చెక్కును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మా కుటుంబాన్ని ఆదుకున్న తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు, తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, నియోజవర్గం ఇంచార్జ్ భూపేష్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, దేవగుడి యూత్ (మార్కెట్ యార్డ్ చైర్మన్) నాగేశ్వర్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తులకు సంపూర్ణ సౌకర్యాలు కల్పించాలి


### పుష్పగిరి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఆలయ కమిటీ సభ్యులతో సమావేశమైన సిఐ రోషన్ - ఎస్సై పెద్ద ఓబన్న




**వల్లూరు, మేజర్‌న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పుష్పగిరిలో బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఆలయ కమిటీ సభ్యులతో సమావేశమైన కమలాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.కె రోషిన్, వల్లూరు సబ్ ఇన్స్పెక్టర్ పెద్ద ఓబన్న లు, ఈ సందర్భంగా పుష్పగిరి కమిటీ సభ్యులతో బ్రహ్మోత్సవాల నిర్వహణపై పూర్తిస్థాయిలో చర్చించిన సీఐ ఎస్ఐ లు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ ఈవో, ఆలయ ధర్మకర్త కమిటీ సభ్యులంతా సమిష్టిగా కలిసి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలన్నారు, బ్రహ్మోత్సవాలలో పాల్గొనే భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు, కింద నీటి ప్రవాహం ప్రాంతంలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు, మహిళలు స్నానాలు చేసేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే బట్టలు మార్చుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని తెలిపారు, అదేవిధంగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి, వైద్యనాథేశ్వర స్వామి, శ్రీ కామాక్షి అమ్మవార్ల దర్శనానికి భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు, భక్తుల రద్దీ దృశ్య ఆలయ ప్రాంగణం మరియు పరిసర ప్రాంతాల్లో భద్రత ఏర్పాట్లు మరింత బలోపేతం చేయాలని తెలిపారు, భక్తుల విశ్వాసానికి భంగం కలవకుండా పవిత్రతను కాపాడుతూ బ్రహ్మోత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు, ఈ సమావేశంలో ఆలయ ఈవో శ్రీనివాసులు, ధర్మకర్త దుగ్గిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ రమణారెడ్డి, చంద్ర, పుష్పగిరి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.. పుష్పగిరి బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులు నిబంధనలు పాటిస్తూ ఆలయ సాంప్రదాయాలను గౌరవించాలని, అధికారులు అందిస్తున్న సూచనలను అనుసరించాలని తెలిపిన పోలీసులు.

# భక్తి శ్రద్ధలతో పెద్ద చెప్పలి ఎల్లమ్మ తల్లి తిరునాళ్ల మహోత్సవాలు

### పోటాపోటీగా బండలాగుడు పోటీలు - ఎల్లమ్మ తల్లికి పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి





**కమలాపురం, మేజర్‌న్యూస్ :** 23వ తేదీ నుండి ప్రారంభమైన చెప్పలమ్మ తల్లి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా పెద్దచెప్పలిలో వెలసిన ఎల్లమ్మ తల్లి తిరుణాల సందర్భంగా సోమవారం భక్తిశ్రద్ధ ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు వివిధ ప్రాంతాలను చూచిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు ఆలయ చైర్మన్ తోట రవీంద్ర కుటుంబ సభ్యుల ఆర్థిక సహకారంతో అమ్మవారికి బంగారు చీర బహుకరించారు ఉదయం నుంచి రాత్రి వరకు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాత్రి అమ్మవారిని బంగారు చీరతో అలంకరించి భక్తులకు దర్శనాన్ని కొనసాగించారు అమ్మవారిని నాదస్వర వాయిద్య కళాకారుల నడుమ, కోలాట నృత్య కార్యక్రమాల నడుమ కనుల పండువగా ఊరేగించారు. గ్రామస్థులతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

**బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే**

చెప్పలమ్మ తల్లి తిరుణాల సందర్భంగా సోమవారం నిర్వహించిన బండలాగుడు పోటీలను ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి ఆలయ కమిటీ చైర్మన్ తోట రవీంద్ర కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ తోట రవీంద్ర ఎమ్మెల్యేను పూలమాలతో శాలవాతో సత్కరించారు అనంతరం అమ్మవారి ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు ఉదయం నుంచి రాత్రి వరకు భక్తుల ఆర్థిక సహకారంతో గొప్ప అన్నదాన కార్యక్రమం నిర్వహించారు తిరుణాల సందర్భంగా భక్తులు అమ్మవారికి మొక్కుబడులు చెల్లించుకున్నారు రాత్రికి ఏర్పాటుచేసిన సత్య హరిచంద్ర పూర్తి నాటకం భక్తులను ఆకట్టుకుంది చెప్పలి ఎల్లమ్మ తిరుణాల మహోత్సవాన్ని విజయవంతం చేసిన భక్తులకు దాతలకు కృతజ్ఞతలు తెలిపిన ఆలయ కమిటీ చైర్మన్ తోట రవీంద్ర ఆలయ కమిటీ చైర్మన్ తోట రవీంద్రను 10వ తరగతి పూర్వ స్నేహితులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సూర్యనారాయణ రెడ్డిని డిసిసి బ్యాంకు చైర్మెన్‌గా నియమించడంపై పార్టీ కార్యకర్తలలో ఆనందోత్సవాలు..!

### కడప జిల్లాయువత పార్లమెంటు ఉపాధ్యక్షులు షేక్ జహంగీర్ భాష



**బద్వేల్, మేజర్‌న్యూస్ :** పేదల పాలిట పెన్నిధి సహృదయులు స్నేహశీలి పార్టీ కార్యకర్తల కోసం అహర్నిశలు ప్రేమించిన తెలుగుదేశం అట్లురు మండలానికి ఇన్చార్జిగా ఉంటూ కార్యకర్తలకు కష్టం వచ్చినప్పుడు తన కష్టముగా భావించి తెలుగుదేశం పార్టీ కోసం అదే విధంగా కార్యకర్తలు కు ఏవైనా సమస్యలు వచ్చినప్పుడు నేను ఉండాలంటూ భరోసానిస్తే అట్లూరు మండలంలో అధిష్టానం చెప్పిన మేరకుపార్టీ కార్యక్రమాలను దిగ్విజయంగా పూర్తి చేసినందుకు గాను కూటమి ప్రభుత్వంలో సూర్యనారాయణ రెడ్డికి డిసిసి బ్యాంకు చైర్మన్‌గా ఎన్నిక కావడం ఎంతో సంతోషమన్నారు.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కార్యకర్తలే తన ఊపిరి అంటూ పార్టీ కోసం శ్రమించిన వారిని గుర్తుపెట్టుకుని వారికి ఉన్నత పదవులు అందజేయడం ఎందుకు నిదర్శనం అన్నారు. నేనెంతగానో అభిమానించే తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మంచూరు సూర్యనారాయణ రెడ్డికి డిసిసిబి (జిల్లా సహకార బ్యాంకు )ఛైర్మెన్‌గా నియమించడం మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువనాయకులు బద్వేల్ నియోజకవర్గ ఇన్చార్జ్ రితీష్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇంత పెద్ద బాధ్యత మా పెద్దాయన మంచురు సూర్యనారాయణ రెడ్డి అన్నకు అప్పజెప్పడం నాకు చాలా సంతోషంగా ఉందని, ఇలాంటి పదవులు మరెన్నో ఆయనకు వరించాలని నా మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలుగు యువత కడప పార్లమెంటు ఉపాధ్యక్షులు షేక్ జహంగీర్ భాష సంతోషం వ్యక్తం చేశారు.

## వేముల ఎంపిడిఓగా లోకేశ్వర రావ్

**వేముల మేజర్‌న్యూస్:** వేముల మండలం ఎంపిడిఓ గా వి. లోకేశ్వర రావ్ సోమవారం ఉదయం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న ఇన్చార్జి ఎంపిడిఓ మల్లికార్జున రెడ్డి చక్రయపేట కి బదిలీ కావడంతో ఆయన స్థానం లో లింగాల మండలం ఎంపిడిఓ కార్యాలయంలో ఏఓ గా పని చేస్తున్న లోకేశ్వరరావ్‌ను వేముల ఎంపిడిఓ (ఎఫ్ఏసి) గా ఉన్నతాధికారులు నియమించడంతో ఆయన సోమవారం ఉదయం వేముల ఎంపిడిఓగా ఎంపిడిఓ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వేముల ఎంపిడిఓ లోకేశ్వర రావ్ మాట్లాడుతూ మండలం లో వేసవి కాలం దృష్ట్యా ఎక్కడ కూడా నీటి సమస్య లేకుండా చూడాలి అని,ప్రతి ఒక్కరూ సమయ పాలన పాటించాలని ఆయన సిబ్బంది కి చూశించారు. అనంతరం వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ ఎంపిడిఓ ను వారి కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసి పలు విషయాల పై చర్చించారు. గ్రామాలలో పారిశుద్ధ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని,అలాగే వేసవిలో నీటి సమస్య లేకుండా చూడాలి అని,అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి అని ఎంపిడిఓ కి చుసించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ తో పాటు సర్పంచ్ నగప్ప,పంచాయతీ కార్యదర్శి అల్లురయ్య,హరి,రామాంజనేయ రెడ్డి, గురప్ప,ఉన్నారు.

## పిచ్చినాయుడు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



**ఖాజీపేట మేజర్‌న్యూస్:** ఖాజీపేట మండల పరిధిలోని పత్తూరు గ్రామ పంచాయితీ మాజీ సర్పంచ్, తెదేపా ఆవిర్భావ నేత, సీనియర్ నాయకులు సారే పిచ్చి నాయుడు ఇటీవల అనారోగ్య సమస్యలతో మరణించారు. వ్యక్తిగత కారణాల వలన ఆయన అంత్యక్రియలకు హాజరు కాలేకపోయిన మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ సోమవారం నాడు పిచ్చినాయుడు ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు. పిచ్చినాయుడు కుటుంబానికి పార్టీ తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. టీడీపీలో పిచ్చి నాయుడు సీనియర్ నేత అనీ, నేడు ఆయన మన మధ్య లేకపోవడం బాధాకరమనీ అలాంటి తెగింపు, సమన్వయకర్త లాంటి నాయకుణ్ణి కోల్పోవటం పార్టీకి తీరని లోటు అని సుధాకర్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా పిచ్చినాయుడు గారి చిత్ర పటానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఖాజీపేట మాజీ ఉప మండల అధ్యక్షుడు బొగ్గుల చంద్రబాబు రెడ్డి, తెదేపా మండల కన్వీనర్ తిప్పిరెడ్డి లక్ష్మిరెడ్డి, అగ్రహారం సొసైటీ మాజీ చైర్మన్ గంగవరం కిషోర్ కుమార్ రెడ్డి, కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ రవీంద్రారెడ్డి, తెదేపా సీనియర్ నాయకులు పుల్లయ్య నాయుడు, నాగ శివారెడ్డి, మైనారిటీ నాయకులు సిద్ధారం ఖదిరుల్ల, తెదేపా సీనియర్ కార్యకర్త పల్లె గంగాధర్, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం చాలా అభివృద్ధి చెందింది : గిద్దలూరు ఎమ్మెల్యే



**బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారిమఠంలోని జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ని దర్శించుకున్న గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి వీరికి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ , పూర్వపు మఠాధిపతి కుమారుడు శ్రీ దత్తాత్రేయ స్వామి ప్రత్యేక స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదలను అందజేశారు. అనంతరం శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి మఠం ,కాంపౌండ్ వాల్ , కళ్యాణ మండపం శ్రీ కనుమ పోలేరమ్మ గుడి అక్కడ వసతులను కాంపౌండ్ వాల్ చాలా అభివృద్ధి చేశారని ఆయన అన్నారు. నాకు కూడా చాలా సంతోషంగా ఉందన్నారు.

# హజ్ హౌస్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషాకు సత్కారం

వేంపల్లె, మేజర్ న్యూస్: పులివెందులకు చెందిన హజ్ హౌస్ కమిటీ డైరెక్టర్ నైనా మహబూబ్ బాషాకు శాలువతో సత్కరం చేశారు. సోమవారం హజ్ హౌస్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషాను వేంపల్లె మండల మైనార్టీ కార్యదర్శి సయ్యద్ పీరా సాహెబ్ మర్యాద పూర్వకంగా కలిశారు. అలాగే హజ్ హౌస్ కమిటీ డైరెక్టర్ గా మహబూబ్ బాషా ఎన్నికైనందుకు సయ్యద్ పీరా సాహెబ్ శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. టిడిపి పార్టీ ముస్లిం మైనార్టీలకు కూడ సముచిత స్థానం కల్పించి నామినేటెడ్ పదవుల్లో పులివెందులకు చెందిన మహబూబ్ బాషా కు హజ్ హౌస్ కమిటీలో స్థానం కల్పించడం సంతోషంగా ఉందని మైనార్టీ మండల కార్యదర్శి సయ్యద్ పీరా సాహెబ్ తెలిపారు. కష్ట కాలంలో పార్టీ కోసం



కృషి చేసిన వారికి సముచిత స్థానం ఉంటుందనే దానికి నిదర్శనం అన్నారు. ప్రభుత్వం ద్వారా ముస్లిం మైనార్టీ సోదరులు హజ్ చేసేందుకు కృషి చేయాలని కోరారు.

# నేడు, రేపు శ్రీ సీతా రామచంద్రస్వామి ఆలయంలో ద్విదశాబ్ది వార్షికోత్సవ కుంభాభిషేక, కళ్యాణ మహోత్సవం

## ఆలయ అర్చకులు గొల్ల పిన్ని లక్ష్మీనరసింహమూర్తి శర్మ

దువ్వూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన దువ్వూరు లోని రామాలయం వీధిలోని శ్రీ సీతా రామచంద్ర ఆలయం లో నేడు మంగళవారం, రేపు బుధవారం ద్వాదశబ్ది వార్షికోత్సవ కార్య క్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అర్చకులు గొల్ల పిల్లి లక్ష్మీ నరసింహ మూర్తి శర్మ తెలిపారు. స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంర వైశాఖ మాసం శుక్ల పక్షం తదియ తిథి బుధవారం 30వ తేది దువ్వూరు మండలం, దువ్వూరు గ్రామములో శ్రీ రామాలయ వీధి యందు వెలసిన శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానము ప్రతిష్ట జరిగి 20 సంవత్సరాలుపూర్తి అయిన సందర్భంగా ఆలయము నందు 2 రోజులు అనగా 29,30 తేదీల యందు స్వామి వారికి అభిషేకం అలంకరణ సేవ, హెూమం, కుంకుమార్చనలు, కళ్యాణము, కుంభాభి షేకం, అన్నదానం, స్వామివారి ఉత్సవ ఊరేగింపు కార్యక్రమములు జరుపుటకు గ్రామ పెద్దలు, భక్తులు కార్యనిర్వాహకులు వైభవంగా జరుపుటకు నిశ్చయించినారు. గ్రామ, గ్రామేతర భక్తాదులు అందరు విచ్చేసి పై కార్యక్రమములందు పాల్గొని కార్యక్రమమును జయప్రదం చేసి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆశిస్తున్నాము. ఆలయ



కార్యనిర్వాహకులు, ఆలయ అర్చకులు తెలిపారు. నేను రాత్రి తాళాల భజన కార్యక్రమం ఉంటుందన్నారు. బుధవారము స్వామి వారి ఊరేగింపు వెంట మహిళలు పెద్ద ఎత్తున కోలాటం నిర్వహించ బడునని తెలిపారు

# లక్ష్మి నారాయణ మరణం కాంగ్రెస్ పార్టీకీ తీరని లోటు

## లక్ష్మీనారాయణను హత్య చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి

## లక్ష్మి నారాయణ కుటుంబములో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలి

పులివెందుల మేజర్ న్యూస్

లక్ష్మి నారాయణ అంత్య క్రియలలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ అధ్యక్షులు దాదా గాంధీ, నంద్యాల జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నర సింహ యాదవ్, పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి పాల్గొని నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్ష్మి నారాయణ మరణం కాంగ్రెస్ పార్టీ కీ, తీరని లోటు అని, కాంగ్రెస్ పార్టీ ఆలూరు అసెంబ్లీ ఇంచార్జి చిప్పగిరి లక్ష్మీనారాయణను హత్య చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని,ఫోన్ లో లక్ష్మి నారాయణ భార్య తో మాట్లాడి ధైర్యం చెప్పిన పీసీసీ అధ్యక్షురాలు వై ఎస్ షర్మిల రెడ్డి సి డబ్ల్యూ సి మెంబర్ రఘు వీరారెడ్డిలు,లక్ష్మి నారాయణ కుటుంభములో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని, పత్తి కొండ డివిస్పీ ని సస్పెండ్ చేయాలి, పోలీస్ ల వైఫల్యం తో నే ఈ హత్య జరిగిందని, దళిత, బహుజన, గిరిజన,



మైనారిటీ వర్గాలపై రోజురోజుకు హత్యలు పెరిగా యని, రాష్ట్ర ములో శాంతి భద్రతలు లోపించాయని, జాతీయ ఎస్సి కమిషన్ దృష్టికి తీసుక వెళ్తాము ఈ సందర్భంగా వారు తెలిపారు.

# ఉగ్రవాదుల దాడిగి నిరసనగా బద్వేల్ న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ..!




బద్వేల్ మేజర్ న్యూస్ : జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాం లో ఈనెల22 వతేదీన పర్యాటకులపై విచక్షణా రహితంగా మతోన్మా త తీవ్రవాదులు దాడులు చేసి వారిని మతం అడిగి మరీ అత్యంత కిరాతకంగా చంపడాన్ని నిరసిస్తూ బద్వే లు న్యాయవాదులు మతోన్మాద తీవ్రవాద చర్యలకు వ్యతివేకంగా సోమవారం ర్యాలి చేసి నీరసన తెలియజేసారు. ఈ సందర్భంగా దాడిని ఖండిస్తూ న్యాయవాదులు మాట్లాడుతు అమాయకపు పర్యాటకులను మతం అడిగి మరి 26 మందిని నిర్దాక్షిణ్యంగా చంపడం చాల హేమమైన చర్యగా బావించారు. దీని దీని వెనుక పాకిస్థాన్ దేశం హస్తం ఉందని ఆదారాలు కూడా ఉన్నందున ఆ దేశానికి సరైన బుద్ధి చెప్పాలని. భారత ప్రభుత్వన్ని కోరుచు భవిష్యత్ లో ఇలాంటి ఘటనలుమరల పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం తీవ్ర వాద న్ని కఠిన నిర్ణయాలు తీసుకొ వలసిన సమయం ఆసన్నమైందిఅని వారిదరిగా. అదేవిధంగాతీవ్ర వాదంపై భారత దేశ ప్రభుత్వం తీసుకొను ఏ చర్యకైనా భారత దేశ ప్రజల సంపూర్ణ మద్దతు ప్రభుత్వానికి ఉంటుంది అని తెలియచేసారు. తీవ్రవాదుల చేతుల్లో ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబాలకు ప్రగాడే సాను భూతని తెలియ జేసారు. ఈ నిరసన కార్యక్రమంలో న్యాయ వాదుల సంఘం అధ్యక్షులు డి వి ఎస్ ఆర్ కృష్ణ జనరల్ కార్యదర్శి మురళి క్రిష్ణ, సీనియర్ న్యాయ వాదులు చంద్రబాబు ఓబుల్ రెడ్డి.బ్రహ్మారెడ్డి. రాజేశ్వరరావు.ప్రదీష్ కుమార్ .నూతి శ్రీనివాసులు. న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు

# క్రమశిక్షణ గల విద్యార్థి ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారు

## ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం సేవలు వెల కట్టలేనివి

## ఉచిత కోచింగ్ ముగింపు సమావేశంలో సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



పులివెందుల మేజర్ న్యూస్ స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం సేవలు వెల కట్టలేనివి అని విద్యార్థి దశ నుండే ఎవరైతే క్రమశిక్షణ కలిగి ఉంటారో ఆ విద్యార్థి ఉత్తమ పౌరులుగా ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని ఎస్ సి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ అధినేత సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఉచిత కోచింగ్ ముగింపు సమావేశంలో పేర్కొన్నారు. గత నెల రోజులుగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో ఈ ఏడాది ప్రభుత్వం నిర్వహిస్తున్న పాలీసెట్, ఏపీ ఆర్ జేసీ ప్రవేశాల కొరకు స్థానిక సత్రం బడిలో నిర్వహించిన ఉచిత కోచింగ్ కార్యక్రమం సోమవారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ సి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ అధినేత సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ గత 16 సంవత్సరాలు గా గ్రామీణ, పట్టణ ప్రాంత పేద విద్యార్థులు కూడా పోటీ పరీక్షల పట్ల, ఉన్నత చదువు అభ్యసించేందుకు ఆసక్తి పెంచేలా ఈ ఉచిత కోచింగ్ ఎంతగానో దోహదపడిందని , ఈ కార్యక్రమం చేపడుతున్న స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం సేవలు అభినందనీయమని అన్నారు. స్నేహిత అమృత హస్తం సేవాసమితి విద్య, వైద్యం, పర్యావరణ సామాజిక సేవా కార్యక్రమాలను ఆయన కొనియాడారు. లింగాల మండల విద్యాశాఖ అధికారి రామకృష్ణయ్య మాట్లాడుతూ ఈ పాలీసెట్‌లో విద్యార్థులు పొందే ర్యాంక్ వారి భవిష్యత్తు విజయాలకు ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. అనంతరం మాక్ పాలీసెట్ (నమూనా పరీక్షల) లలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విజేతలైన బాలుర విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ సుందరేస్వర్, దుర్గా నాగేంద్ర నంది వర్ధన్ రెడ్డి, బాలికల విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ సహాన్, శ్రావణి యామినిలకు సారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం రామసుబ్బారెడ్డి, వెంకట నారాయణ,కృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, అమర్ నాథ్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి, నాగార్జున రెడ్డి, విజయానందన్ రెడ్డి,శివ గంగాధర్ రెడ్డి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజుల చేతులమీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైకాపా విద్యార్థి విభాగం నాయకులు రాఘవేంద్ర రెడ్డి, నేత్ర సేకరణ కేంద్రం టెక్నిషియన్ హరీష్ పాల్గొన్నారు.

# యర్రగుంట్ల మున్సిపాలిటీలో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహనా సమావేశం

యర్రగుంట్ల మేజర్ న్యూస్ నగర పంచాయతీ పరిధిలో ప్లాస్టిక్ విని యోగాన్ని పూర్తిగా నిషేధించేందుకు చర్యలు తీసుకుంటున్నమని సోమవారం మున్సిపల్ కమిష నర్ శేషపాణి వ్యాపారస్తుల కోసం ఒక ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహిం చా రు. ఈ సమావేశంలో ప్లాస్టిక్ కవర్లు, కప్పులు, గ్లాసులు వంటి వాటి



వినియోగంపై పూర్తిస్థాయి నిషేధం విధిం చనున్నట్టు కమిషనర్ తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపారులకు రూ.2,500 నుంచి రూ.5వేలు వరకు జరిమానా విధించ నున్నట్టు పేర్కొ న్నారు. ప్లాస్టిక్ వినియో గాన్ని ప్రోత్సహించిన వ్యక్తులకు రూ.250 నుంచి రూ.500 వరకు జరిమానా విధించబడు తుందని హెచ్చరించారు. పర్యావరణ పరి రక్షణే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు పేర్కొ న్నారు. ప్రజలందరూ సహకరించి నగరాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చే దిశగా ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మేనేజర్ పుల్లయ్య, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# జీతాలు కోసం ఎంపిడిఓకు వినతిపత్రం సమర్పించిన సచివాలయ ఉద్యోగులు

వేంపల్లె, మేజర్ న్యూస్: గత రెండు నెలలుగా వేంపల్లె పంచాయతీ పరిధిలోని గ్రామ సచివాలయాల్లో పని చేస్తున్న సచివాలయ ఉద్యోగులకు జీతాలు అందలేదు. దీంతో సోమవారం ఎంపిడిఓ కుళాయమ్మకు సచివాలయ ఉద్యోగులు తమకు జీతాలు మంజూరు చేయాలని వినతి అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయ ఉద్యోగులు మాట్లాడుతూ వేంపల్లె పంచాయతీ పరిధిలోని 8 గ్రామ సచివాలయాల్లో 60 మంది సిబ్బంది ఆయా విభాగాల్లో పని చేస్తున్నారని చెప్పారు. గ్రామ సచివాలయాల్లో పని చేస్తున్న ఉద్యోగులకు వేంపల్లె పంచాయతీ కార్యదర్శి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో జీతాలు వచ్చేవని కాని ఇటీవల ఇఓ సుబ్బారెడ్డిని ఉన్నతాధికారులు సస్పెండ్ చేయడం జరిగిందని చెప్పారు. ఇఓ సస్పెండ్ కావడం వలన సచివాలయాల్లో పని చేస్తున్న 60 మందికి రెండు నెలలు నుండి జీతాలు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. జీతాలు కోసం ఎదురు చూస్తున్నట్లు తెలిపారు. పంచాయతీ కార్యదర్శి రాక పోవడం తో మా జీతాలు కూడ నిలిచి పోయాయని సచివాలయ ఉద్యోగులు వాపోయారు. జీతాలు మంజూరు కాక పోవడంతో ఇంటి ఖర్చులకు కూడా డబ్బులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెప్పారు.



గతంలో కూడ జీతాల విషయంపై ఎంపిడిఓకు విన్నవిం చడం జరిగిందని చెప్పారు. జీతాలు మంజూరుపై జిల్లా ఉన్నతాధి కారులు స్పందించి జీతాలు మంజూరు చేయాలని కోరారు. జిల్లా అధికారులు జీతాలు విషయంపై నివేదిక పంపి సచివాలయ ఉద్యోగులకు జీతాలు మంజూరు అయ్యే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వినతిపత్రం ఇచ్చే కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయండి

## బిజెపి ఎమ్మెల్సీ సోము వీర్రాజు



వేంపల్లె, మేజర్ న్యూస్: క్షేత్ర స్థాయిలో బిజెపి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని ఎమ్మెల్సీ సోము వీర్రాజు సూచించారు. సోమవారం విజయవాడలోని ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జిల్లా కార్యదర్శి ప్రధాన కార్యదర్శి గాలిహరిప్రసాద్, కార్యదర్శి అరకట వేముల హరి నారాయణ ఎమ్మెల్సీని సత్కరించారు. దేశ ప్రయోజనాలను, వికసిత భారత్ ని దృష్టిలో ఉంచుకుని ప్రధాని మోడీ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్సీ సూచించారన్నారు. ఏపి రాజధాని అమరావతి అభివృద్ధే ఎన్డీఏ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలియజేసినట్లు వారన్నారు. అలాగే వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై ముస్లిం సోదరులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉందని, ఈ చట్టం గురించి అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని ఎమ్మెల్సీ తెలిపారన్నారు.

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచనతో డొక్కా సీతమ్మ భోజన పథకం పేరు చరితార్థం

## జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్




వేంపల్లె, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ లో అన్నపూర్ణగా డొక్కా సీతమ్మ ఒక గొప్ప మహిళా గా పిలువబడుతోందని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నాయకులు, డా. దాసరి రవిశంకర్ అన్నారు. సోమవారం డొక్కా సీతమ్మ వర్ధంతి సందర్భంగా స్థానిక పట్టణంలోని తన కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డొక్కా సీతమ్మ గోదావరి జిల్లాల్లో పేదలు, ప్రయాణీకులకు ఆహారాన్ని అందించేయడంలో తన జీవితమంతా గడిపిందని అన్నారు. సీతమ్మ చదువు లేని సాధారణ స్త్రీ అని చెప్పారు. అన్న మో రామచంద్ర అన్న వారి ఆకలి తీర్చిన మహా ఇల్లాలు అని కొనియాడారు. ఆకలి గొన్న వారికి అన్నం పెట్టడమే ధ్యేయంగా, అతిథి దేవోభవ అన్న పదానికి ఉదాహరణగా నిలిచిన వ్యక్తి డొక్కా సీతమ్మ కీర్తి పతాకను ఆంధ్ర దేశం నుంచి ఇంగ్లాండు వరకు వ్యాపింప జేసీ మాతృ ప్రేమను అతిథులకు పంచి జీవితాన్ని చరితార్థం చేసుకున్న అపర అన్నపూర్ణ డొక్కా సీతమ్మ అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ పాఠశాలల్లో భోజనం పెట్టే కార్యక్రమానికి ఏపి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచనల మేరకు డొక్కా సీతమ్మ భోజన పథకం అని పెట్టి ఆమెను గౌరవించారని దాసరి రవిశంకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సభ్యులు రమణయ్య, నారాయణ, చెన్నకృష్ణా రెడ్డి, క్రిష్ణ, రామాంజనేయులు, వీర మహిళ లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ పర్యాటక శాఖ,సాంస్కృతిక మంత్రితో అక్కులగారి విజయ్



పులివెందుల మేజర్ న్యూస్ కూటమి ప్రభుత్వ పర్యాటక శాఖ, సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ని సోమవారం కడప జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అక్కులు గారి విజయ్ కుమార్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. వాటిలో భాగంగా ముందుగా మంత్రిని దృశ్యాలతో సత్కరించి శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిమను అందించి వారితో పలు విషయాలను చర్చించారు. అనంతరం ఆయన అక్కులగారి విజయ్ని ఆప్యాయంగా పలక రిస్తూ పులివెందుల నియోజక వర్గం విషయాలను అడిగి తెలుసుకోవడం జరిగిం ది. అనం తరం మంత్రి విజయ్ తెలిపిన పలు విషయా లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తప్ప కుండా నెరవేస్తానని విజయ్కి హామీ ఇచ్చారు.

# విభిన్న నృత్య రూపాలను ఒకే వేదికపై చేర్చడమే నృత్య దినోత్సవం

## నేడు అంతర్జాతీయ నృత్య దినోత్సవం

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: అంతర్జాతీయ నృత్య దినోత్స వం 1982 లో యునెస్కో సంస్థ అయిన ఎన్.జి.ఓ ఇంటర్నేషనల్ డాన్స్ కమిటీ చే ప్రారంభించారు. ఈ దినాన్ని ప్రతి సంవత్సరం ఏప్రిల్ 29 న జరుపుకుంటారు.




**చరిత్ర** అంతర్జాతీయ నృత్య దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఏప్రిల్ 29 న ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. ఈ రోజున నృత్యం యొక్క విలువ ప్రాముఖ్యతను జరుపుకునే రోజు. ఈ రోజున ఈవెంట్లు ఉత్సవాల ద్వారా ఈ కళారూపంలో పాల్గొనడం విద్యను ప్రోత్సహించడం జరుగుతుంది. ఆధునిక బ్యాలెట్ సృష్టికర్తగా ప్రసిద్ధి చెందిన జీన్-జార్జెస్ నోవెర్రే (1727-1810) జన్మదినాన్ని సూచిస్తున్నందున ఏప్రిల్ 29 వ రోజు ఎంపిక చేయబడింది. ఈ దినం యొక్క ముఖ్య ఉద్దేశం నృత్య కళారూపం ప్రపంచీకరణను ఛేదించడానికి, అన్ని రాజకీయ, సాంస్కృతిక, జాతి అడ్డంకులు అధిగమించడానికి, సాధారణ భాషలో గల నృత్య రీతులు గల ప్రజలందరినీ ఒకే చోటికి తేవడానికి కృషి చేయుట ప్రపంచ నృత్య కూటమి దాని నృత్య కమిటీ ఈ దినాన్ని పారిస్లోని యునెస్కో లోనూ, ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారు.

**నృత్య దినోత్సవం యొక్క ఉద్దేశ్యం**

అంతర్జాతీయ నృత్య దినోత్సవం యొక్క ముఖ్య లక్ష్యం నృత్యం ఒక కళారూపంగా, సాంస్కృతిక వ్యక్తీకరణ సాధనంగా విద్యా సాధనంగా ప్రజలలో అవగాహన పెంచడం. ఇది ముఖ్యంగా ప్రపంచ వ్యాప్తంగా ప్రభుత్వాలు మరియు విద్యా సంస్థలను విద్యా వ్యవస్థలో నృత్యాన్ని ఏకీకృతం చేయమని ప్రోత్సహిస్తుంది, ప్రాథమిక విద్య నుండి ఉన్నత విద్య వరకు దాని ప్రాప్యతను నిర్ధారిస్తుంది. ఈ వేడుక ద్వారా అంతర్జాతీయ నృత్య మండలి నృత్యం కళాత్మక సౌందర్యాన్ని ప్రోత్స హిం చడమే కాకుండా, వయస్సు, లింగం లేదా సాంస్కృతిక నేపథ్యం తో సంబంధం లేకుండా అందరికీ అందుబాటులో ఉండే జీవన విధానంగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకుంది.

మానవ సంస్కృతిలో ముఖ్యమైన భాగంగా ఉన్నప్పటికీ, నృత్యం తరచుగా ప్రపంచవ్యాప్తంగా అధికారిక గుర్తింపును కోల్పోతుంది. 2003 అంతర్జాతీయ నృత్య దినోత్సవ సందేశంలో, అంతర్జాతీయ నృత్య మండలి అధ్యక్షుడు ప్రొఫెసర్ అల్కిస్ రఫ్టిస్ ఇలా పేర్కొన్నాడు: ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 200 దేశాలలో, నగానికి పైగా నృత్యానికి సంబంధించిన చట్టపరమైన సూచనలు లేవు, అది సానుకూలంగా లేదా ప్రతికూలంగా ఉండవచ్చు. ప్రభుత్వ బడ్జెట్లు ఈ కళారూపాన్ని ప్రోత్సహించడానికి ఎటువంటి నిధులను కేటాయించవు. ప్రైవేట్ మరియు ప్రభుత్వ సంస్థలు రెండూ నృత్య విద్యను నిర్లక్ష్యం చేస్తాయి.

# క్రీడలతో తమ గుర్తింపు సాధించాలి

## టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రవితేజరెడ్డి



వేంపల్లె, మేజర్ న్యూస్: క్రీడలతో యువత తమ గుర్తింపు సాధించుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రవితేజరెడ్డి, కన్వీనర్ రామమునిరెడ్డి లు అన్నారు. సోమవారం స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నాగిశెట్టి సునీల్ ఆధ్వర్యంలో వేంపల్లె ప్రీమియర్ లీగ్-4 క్రికెట్ టోర్నమెంట్ పోటీలను వారు ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులతో కరచాలనం చేశారు. వారు మాట్లాడుతూ క్రీడలు ప్రతి ఒక్కరికీ ఎంతో ముఖ్యమని, దీంతో మానసిక ఒత్తిడి, క్రమ శిక్షణ, అంకిత భావం పెరుగుతాయని చెప్పారు. క్రీడలతో తమ ప్రతిభను చూపాలని కోరారు. ప్రీమియర్ లీగ్ పోటీల్లో పదిజట్లు పాల్గొనేందుకు వచ్చాయి. గెలుపొందిన జట్లకు ప్రథమ, ద్వితీయ ప్రైజ్ మనీ అందించనున్నారు. కార్యక్రమంలో టిడిపి మండల ఉపాధ్యక్షుడు వీరభద్ర, నాయకులు వేమా కుమార్, మహమ్మద్, శ్రీను, పీరా పాల్గొన్నారు.

# మరుగుదొడ్డి ఏర్పాటు చేసి మానవత్వం చాటుకున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు



కాశినాయన మేజర్ న్యూస్ కాశినాయన మండలం నర్సాపురం గ్రామాని కి చెందిన గోసల సుబ్బమ్మ,అనే మహిళ పూసలమ్ముతూ జీవనం సాగిస్తు న్నారు. అయితే ఐదు సంవత్సరాలుగా షుగర్ వ్యాధితో బాధపడుతుంది.షుగర్ ఎక్కువయ్యి కాలు పూర్తిగా దెబ్బతిని జీవనాధారం కోల్పో యింది.ఈ విషయం తెలుసుకున్న మూలపల్లె పాఠశాల హెడ్మాస్టర్ చంద్రశేఖర్ ఇదివరకే ఆమె కుటుంబానికి నిత్యావసర సరుకులు, బట్టలు, ఐదు వేల రూపాయల నగదును సహాయంచేసి మానవత్వం చాటుకున్నాడు. ఇటీవల సుబ్బమ్మ మరుగుదొడ్డి లేక అవస్థపడు తుండడం గమనించి సొంత ఖర్చుతో దగ్గరుండి 30 వేల రూపాయలతో మరుగు దొడ్డి నిర్మించాడు..మా కష్టాలను గమనించి మాకు సహాయం చేయదలచి ముందుకొచ్చి నందుకు సుబ్బమ్మ వారి కుటుంబం తరుపున ఉపాధ్యాయుడు చంద్రశేఖర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణం చుతము రారండి

## ఘనంగా ఆలయ 17వ వార్షికోత్సవ వేడుకలు

పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ పులివెందుల మండలం పుట్రానిపేట గ్రామంలో వెలిసిన శ్రీదేవి, శ్రీ భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి 17 వార్షికోత్సవ వేడుకలను మంగళవారం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వహలు తెలిపారు. మంగళవారం ఉదయం గణపతి పూజ, స్వస్తివాచన, నవగ్రహ ఆరాధన, ప్రధాన దేవత కలశ స్థాపన, మూలవిరాట్ ఉత్సవమూర్తుల కు పంచామృతాభిషేకం, పుష్ప ఆభరణ అలంకరణ, మహా మంగళహారతి , నైవేద్యం మహా మంగళహారతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ సోమేపల్లి శ్రీనివాస్ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 గంటల నుండి 11 లోపల శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు స్వామివారి అన్న ప్రసాదం వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సాయంత్రం నాలుగు గంటల నుండి స్వామివారి గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున భక్తతుర్ల తప్పక విచ్చేసి స్వామివారి పూజారికార్యములు అభిషేక కళ్యాణమోహన్చమును తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన పిలుపునిచ్చారు.



# వాసవిమాత పాదాలకు పాలాభిషేకం


## ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్



వేంపల్లె, మేజర్ న్యూస్: అఖిల భారత పెనుగొండ శ్రీవాసవి మాత పాదాలకు పాలాభిషేకం నిర్వహించినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు టి.చంద్రశేఖర్ అన్నారు. సోమవారం స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో సత్యసాయి జిల్లా పెనుగొండ ప్రాంతం నుంచి విచ్చేసిన శ్రీవాసవి మాత ఉత్సవ అమ్మవారు, అమ్మవారి పాదుకలకు వేద మంత్రోచ్చరణ, భక్తీ శ్రద్ధలతో పాలాభి షేకం చేశారు. ఉత్సవ అమ్మవారికి మంగళ వాయిద్యాలు, బాణ సంచాలతో ఘన స్వాగతం పలికారు. అర్చ కుడు ప్రసాద్ శర్మ నేతృత్వంలో పాలాభిషేకం అనంతరం పాదుకలను పుష్పాలతో అలం కరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆర్య వైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో అమ్మవారి పారాయణం, లలిత సహస్ర నామాలు పటించారు. ఆర్యవైశ్య మహిళలు ఒడిబియ్యం పోశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్య క్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బు, మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగేశ్వరమ్మ, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో శాంతి భద్రతలు అధ్వాన్నం

## సిఎం గారూ! అమరావతి భజన తగ్గించుకొని శాంతి భద్రతలపై దృష్టి పెట్టండి : డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



వేంపల్లి, మేజర్ న్యూస్: రాష్ట్రంలో శాంతి భద్రతలు అధ్వాన్నం గా తయారయ్యాయని రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి విరుచుకుపడ్డారు. సోమవారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రం లో శాంతి భద్రతలు నానాటికీ తీసికట్టు నాగం భట్లు అన్నట్లు తయారయ్యాయన్నారు. ఆడవాళ్ళకు, మగ వాళ్లకు, హిజ్రాలకు ఎవ్వరికీ రక్షణ లేదు. వేట కొడవళ్ళు వీరవిహారం చేస్తు న్నాయ్. మద్యం, డ్రగ్స్, గంజాయి,జూదం,బెట్టింగులు విచ్చలవిడిగా సాగుచున్నాయ్. నిన్న ఆదివారం పట్టపగలు కర్నూల్ జిల్లా, ఆలూరు అసెంబ్లీ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త,మాజీ జెడ్పిటిసి సభ్యులు చిప్పగిరీ లక్ష్మి నారాయణను టిప్పర్‌తో డీకొట్టి వేట కొడవళ్ళ తో నరికి చంపారు. ఏప్రిల్ 22 న ప్రకాశం జిల్లా, నాగులుప్పలపాడు మండలం,అమ్మనబ్రోలు కు చెందిన టిడిపి నేత వీరయ్య చౌదరిని ప్రత్యర్థులు చంపారు. మార్చి 3న విజయనగరం జిల్లాలో దేవి అనే ఒక యువకుడు మద్యం మత్తులో జుట్టు పట్టుకొని లాగాడు. 8-2-2025 న ప్రకాశం జిల్లా దొనకొండ మండలం,ఇండ్ల చెరువు గ్రామం లో మద్యం మత్తులో మరియ దాస్ తన తండ్రి యేసును రంపంతో కోసి చంపాడు. ఏప్రిల్ 1న ఆలూరు మండలం, అరికెర గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ ఈరన్నను కండ్లల్లో కారం చల్లి వేట కొడవళ్ళతో నరికి చం పారు. జనవరి 1న పులి వెందుల నియోజక వర్గం, తొండూర్ మండలం, తుమ్మలపల్లి గ్రామానికి చెందిన గంగాధర్ రెడ్డి మద్యం మత్తులో భార్య శ్రీలక్ష్మిని, కుమార్తె గంగోత్రిని నరికి చంపాడు. ఇలా చెప్పుకుంటూపోతే కొండ వీటి చాంతాడు అవుతుంది. నేర చరిత్ర గల ఎమ్మెల్యేలలో ఆంధ్ర ప్రదేశ్ నెంబర్ 1 స్థానం లో ఉంది.79 శాతం మంది నేరచరిత్ర ఉంది. లక్ష్మి నారాయణను చంపిన వారిని పట్టుకొని చట్టపరం గా శిక్షించాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు.

# మహిళా చైతన్యమే దేశానికి శ్రీరామరక్ష

# శ్రీ శ్రీ విరజానంద స్వామి






స్థానిక బద్వేల్ పట్టణంలో సోమవారం నంది పల్లె శ్రీ విశ్వశాంతి విద్యాలయం నందు రాష్ట్ర సేవికా సమితి ప్రాథమిక శిక్షా వర్గ ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తొట్లపల్లి ఆశ్రమం పీఠాధిపతి శ్రీ శ్రీవిరజానంద స్వామి మాట్లాడుతూ మహిళల్లో వచ్చే చైతన్యం దేశానికి శ్రీరామరక్షగా నిలబడుతుందని తెలిపారు మహాభారతంలో ఒక మహిళకు జరిగిన అవమానాన్ని చూస్తూ నిలువరించలేకపోయినా గొప్ప వారిని అందరిని చివరకు సంహరించి నట్లు మన పురాణాలు తెలుపుతున్నాయి మహిళల చైతన్యంతో కుటుంబంలోని ప్రతి వ్యక్తి చైతన్యవంతులవుతారని తెలిపారు ఇటీవల కాలంలో బంగ్లాదేశ్ నందు హిందువుల మీద జరిగిన దాడి మరియు కాశ్మీర్ రాష్ట్రంలో పహాల్గవ ప్రాంతంలో జరిగిన దాడి కేవలం హిందూ సమాజం మీద జరిగిన దాడిగా అభివర్ణించారు హిందువ ముస్లిమా అడిగిమరీ సంహరించారు ముస్లిం అన్న వ్యక్తిని నిర్ధారించుకోవడానికి కల్మ చదవమని చెప్పి మరియు అంతటితో ఆగకుండా బట్టలు విప్పి సున్తీ చేయించుకున్నరా లేదా చూసి మరి వేరు చేశారని తెలిపారు రాష్ట్ర సేవికాసమితి సభ్యులు నిర్వహిస్తున్న శిక్షణ శిబిరాల్లో పాల్గొన్న ప్రతి మహిళ ఒక శక్తిగా రూపాంతరం చెందిందని తెలిపారు ఈ కార్యక్రమాన్ని జిల్లా కార్యవర్గ మాధవి లత ఆధ్వర్యంలో బద్వేల్ కండ కార్యవర్గం ధనలక్ష్మి కవిత సహకారంతో నాలుగు రోజులపాటు నిర్వహించారు అందులో భాగంగా ఉదయం పదసంచలాన్ని నిర్వహిం చారు కార్యక్రమానికి రాష్ట్రీయ స్వయం సంగం బద్వేల్ ఖండ కార్య వా రామకోటిరాజు ఆర్ఎస్ఎస్ సభ్యులు పళ్లెం శెట్టి శ్రీనివాసులు వేణు గోపాల్ రెడ్డి తిరుపాత్రెడ్డి రమణ సంజీవరెడ్డి రామకృష్ణ సేవా సమితి అధ్యక్షులు అంకయ్య బద్దెన కళా పీఠం అధ్యక్షులు సాంబశివారెడ్డి శ్రీ సరస్వతి విద్యా మందిరం కార్యదర్శి పెద్ది సుధాకర్ మరియు పెద్ద సంఖ్యలో బద్వేల్ పట్టణ హిందూ బంధువులు పాల్గొన్నారు

# అర్జీలను వెంటనే పరిష్కరించాలి

## తహసీల్దార్ అక్బల్ బాషా ... ఎంపీడీవో సి. రామకృష్ణ



దువ్వూరు, మేజర్ న్యూస్ : సమస్యలను పరిశీలించి వెంటనే వాటిని పరిష్కరించాలని మండల తహసిల్దార్ అక్బల్ బాషా, ఎంపీడీవో రామకృష్ణ పేర్కొన్నారు. సోమవారం తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా స్వీకరించే అర్జీలను పరిశీలించి వెంట నే పరిష్కరించాలని మండల తహసిల్దార్ అక్బల్ బాషా, ఎంపీడీవో రామకృష్ణ మండల అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుండి ఫిర్యా దులను స్వీకరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ అక్బల్ బాషా, ఎంపీడీవో రామకృష్ణ మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన అర్జీలకు అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ జరిపి వారికి న్యాయం చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పని సరిగా పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు వివిధ రకాల అర్జీలు అందించారు. వీటిని సంబంధిత అధికారులు పరిష్కరించాలని మండల అధికారులకు, గ్రామ రెవెన్యూ అధికారులకు సూచించారు. కలెక్టర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కూడా అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ వేణుగోపాల్, ఐసిడిఎస్ సూపర్వైజర్ వరలక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ షేక్ చాందిని, పాల్గొన్నారు.

# అద్భుతంగా రాష్ట్ర రాజధాని నిర్మాణం

## సీమలో జూన్, జూలైలో ప్రధాన మంత్రి పర్యటన

## టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి



కడప రూరల్ మేజర్ న్యూస్: ఆంధ్ర రాష్ట్ర రాజధాని అమరావతి అద్భుతంగా నిర్మాణం కొనసాగుతుందని టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ద్వారకా నగర్ లోని ఆయన నివాసంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు టెలి కాన్ఫరెన్స్ ద్వారా వివిధ కార్యక్రమాల వివరాలను వివరించారని చెప్పారు. రాయలసీమలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ జూన్, జూలై లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారని, రాయలసీమ అభివృద్ధికి ఆయన దృష్టి సారించారని అన్నారు. అన్ని ప్రాంతాల అభివృద్ధికి చంద్రబాబు కృషి చేస్తున్నారని, దశలవారీగా ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తారని అన్నారు. ఎం ఎస్ ఎం ఎక్కడికి తరలి వెళ్లలేదని, వైసిపి విమర్శలలో వాస్త వాలు లేవని, వారి విమర్శలను కొట్టిపారేశారు. గత ప్రభుత్వ పాలనలో జరిగిన మద్యం కుంభకోణం లో రూ,3 వేల కోట్ల పైచిలుకు అవినీతి జరిగిందని, సహజ సంపదను కొల్లగొట్టి, భూ దందాలు కొనసాగించారని, ఆ పార్టీ నాయకుల తీరుపై విరుచుకుపడ్డారు. చెరిగిన అవినీతి, కుంభకోణాలు బయటికి వస్తున్న కొద్దీ జగన్ కనబడటం లేదని చెప్పారు. కేవలం ఉనికి కోసమే వారి విమర్శలు అన్నారు. జూన్లో తల్లికి వందనం అమలు చేయడం జరుగుతుందన్నారు. పరిశ్రమల ఏర్పాటుకు ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారని, పారిశ్రామి కంగా రాష్ట్రం అభివృద్ధి చెందడం ఖాయమన్నారు. కొప్పర్తిని ఇండస్ట్రియల్ హబ్ గా మార్చే అందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుం దన్నా రు. ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి మాట్లాడుతూ ఎన్నికల్లో నగర ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే అందుకు తాను కట్టుబడి ఉన్నానని, హామీలు నెరవేర్చి తీరుతానని చెప్పారు. ఐటీ పార్కు 10 ఎకరాలు కేటాయించారని చెప్పారు. కొప్పర్తి పారిశ్రామిక వాడలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ త్వరలో ప్రారంభమవుతుందని అన్నారు. మన కడప స్వచ్ఛ కడప కు ప్రతి ఒక్కరు సహకరించి, క్లీన్ కడపగా మార్పు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా అభివృద్ధి లో కొప్పర్తి పారిశ్రామిక వాడ కీలక భూమిక పోషిస్తుందని చెప్పారు.

# జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత పర్యటన రద్దు



కడప – మేజర్ న్యూస్ జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత మంగళవారం నాటి కడప పర్యటన రద్దయ్యింది. ఈ మేరకు మంత్రి కార్యాలయం సోమవారం ఒక ప్రకటన విడుదల చేసింది. వచ్చే నెల రెండో తేదీన రాజధాని అమరావతి పనుల పున: ప్రారంభానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడి రానున్నారు. ప్రధాని రాక నేపథ్యంలో జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత పర్యటన రద్దయ్యింది. సీపీ బ్రౌన్ అదనపు గ్రంథాలయ భవనం, స్టార్టప్ భవన నిర్మాణ పనుల శంకుస్థాపన తేదీని త్వరలో ప్రకటించనున్నట్లు ఆ ప్రకటనలో మంత్రి కార్యాలయం తెలిపింది.

# మంత్రి సత్య కుమార్‌ని కలిసిన బీజేపీ జిల్లా కార్యదర్శి హరి నారాయణ

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: విజయవాడ నందు సోమవారం జరిగిన సత్యాకా లం పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కిషన్ రెడ్డి, గౌరవ అతిథిగా మంత్రి నాదెండ్ల మనోహర్ విచ్చేసి కృత్తికర్తగా మంత్రి సత్య కుమార్ సత్యకాలం 2 పుస్తక ప్రచురణను విడుదల చేశారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ కడప జిల్లా కార్యదర్శి అరకటవేముల హరి నారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొని సత్య కుమార్ కి శుభాభినందనలు తెలిపారు. తర్వాత సత్య కుమార్ మిత్రుడు హరి నారాయణకి శుభాకాంక్షలు సత్య కుమార్ అని ఆటోగ్రాఫ్ ఇచ్చారు. ఈ సందర్భంగా



మూడు దశాబ్దాల ఇద్దరి స్నేహాన్ని ఒకరికి ఒకరు గుర్తు తెచ్చుకొని సంతోషించారు.

# సర్కారు వారి వేలంపాట మొత్తాన్ని తగ్గించి నిర్వహించాలి

## నేడు బహిరంగ వేలం పాటలు

ముద్దనూరు మేజర్ న్యూస్: ముద్దనూరు గ్రామపంచాయతీకి సంబంధించిన బస్టాండ్ వేలం పాటకు సర్కారు వారి వేలం పాట గా నిర్ణయించిన మొత్తాన్ని తగ్గించి వేలంపాటలు నిర్వహించాలని వేలం పాటల్లో పాల్గొనాలనే ఆసక్తి గల వారి నుండి అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ముద్దనూరు గ్రామ పంచాయతీకి సంబంధించిన బస్టాండ్ వేలంపాటను సర్కారు వారి వేలంపాటగా 10 లక్షల రూపాయలతో వేలంపాట మొదలు పెట్టాలని గ్రామపంచాయతీ అధికారులు గతంలో నిర్ణయించిన విషయం తెలిసిందే అయితే అది పెద్ద మొత్తంగా భావించి, అంత మొత్తం వసూలు కాదని అప్పట్లో బస్టాండుకు నిర్వహించిన వేలం పాటల్లో ఎవరు పాల్గొనక పోవడం జరిగింది. దీంతో ముద్దనూరు గ్రామపంచాయతీకి సంబంధించిన బస్టాండ్ వేలంపాట వాయిదా పడుతూ వచ్చిన విషయం తెలిసిందే. కేవలం సర్కారు వారి వేలం పాట ఎక్కువ మొత్తంగా ఉన్నదని భావించిన కారణంగా వేలంపాటను పాడేందుకు ఎవరు ముందుకు రాకపోవడంతో, బస్టాండు వేలంపాట మూడుసార్లు వాయిదా పడిన విషయం తెలిసిందే. అయితే ప్రస్తుతం ఈ బస్టాండ్ వేలం పాట కు సంబంధించి నేడు జరుగుతున్న వేలం పాటలో సర్కారు వారి వేలం పాట మొత్తాన్ని తగ్గించి వేలంపాటను ప్రారంభించాలని వేలం పాటలో పాల్గొనాలని ఆసక్తి గల వారి నుంచి అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇది ఇలా ఉండగా నేడు ముద్దనూరు గ్రామపంచాయతీకి సంబంధించిన బస్టాండ్ వేలంపాట తో పాటు జంతువదశాల కు కూడా బహిరంగ వేలం పాట జరుగుతుందని ముద్దనూరు గ్రామపంచాయతీ కార్యదర్శి నరసింహులు తెలిపారు. గతంలో జంతువదశాలకు నిర్వహించిన వేలంపాటను రద్దుచేసి తిరిగి నేడు జంతువుల శాలకూ బహిరంగ వేలం పాటను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీంతో అటు బస్టాండుకు ఇటు జంతువదశాలకు రెండింటికీ నేడు వేలం పాటలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అయితే వేలం పాటల్లో పాల్గొనేవారు ముందుగా ముద్దనూరు గ్రామపంచాయతీ వారు నిర్ణయించిన డిపాజిట్ కట్టాలని తెలిపారు. వేలంపాట నిర్వహణకు ముందు డిపాజిట్ ను కట్టిన వారు మాత్రమే వేలంపాటలో పాల్గొనేందుకు అర్హులని తెలిపారు. డిపాజిట్ కట్టకుండా వేలం పాటలో పాల్గొనేందుక కుదరదు అన్నారు. ఈ బహిరంగ వేలం పాటల్లో పాల్గొన్న దలచేవారు వివరాల కోసం తమను సంప్రదించవచ్చని తెలిపారు.

# అప్సా రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా ములే విజయలక్ష్మి

దువ్వూరు, మేజర్ న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ ప్రైవేట్ పాఠశాలల సంఘం నూతనంగా ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి మహిళా విభాగంలో దువ్వూరు మండలం గుడిపాడు గ్రామానికి చెందిన శ్రీ శంకరాచార్య హై స్కూల్, శ్రీ ఆదర్శ విద్యా సంస్థల ప్రిన్సిపల్ మూలె.విజయలక్ష్మి ఎన్నికైనట్లు అప్సా రాష్ట్ర అధ్యక్షులు సుబ్రహ్మణ్యం రాజు ఒక ప్రకటన లో తెలిపారు. సోమవారం విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి కౌన్సిల్ సమావేశంలో మూలే విజయలక్ష్మి విద్యారంగంలో గత 20 సంవత్సరాలుగా ఉన్నటువంటి అనుభవాన్ని దృష్టిలో ఉంచుకొని ఆమెకు ఈ పదవి ఇచ్చినట్టు ఆయన తెలిపారు . ఈ సందర్భంగా మూలే విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను తన



శక్తి మేరకు పరిష్కరించడంలో సహాయపడ తానని పేర్కొన్నారు. మూలే విజయలక్ష్మి కి పదవి రావడం పట్ల పాఠశాల కరస్పాండెంట్ మూల రామ్మోహన్ రెడ్డి, మండలంలోని పలువురు ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు, పలువురు అభినందనలు తెలిపారు.

# మార్కెట్లో చలివేంద్రం ప్రారంభించిన భూపేష్ రెడ్డి



జమ్మలమడుగు మేజర్ న్యూస్: జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని కూరగాయల మార్కెట్ నందు ఏర్పాటు చేసిన చలివేంద్రంను ఈరోజు జమ్మలమడుగు నియోజవర్గం తెలుగు దేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బ రామిరెడ్డి ప్రారంభించారు. మున్సిపల్ కమి షనర్తో కలిసి మార్కెట్ సందర్శించి మార్కెట్ లో దుకాణ దారుల సమస్యలు తెలుసు కున్నారు. కూరగాయల మార్కెట్ నందు దుకాణాలు ఏర్పాటు చేసుకుని జీవనం సాగించే వ్యాపారస్తులు తమ సమస్యలను భూపేష్ రెడ్డి దృష్టికి తీసుకురాగా వారి సమస్య లను వీలైనంత త్వరలోనే పరిష్కరిస్తా ననీ దుకాణ దారులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట రామిరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి, బిజెపి ముస్లిం మైనారిటీ నాయకులు బేపారి మహమ్మద్ రఫీ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, అధికారులు, నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైవియు. డిగ్రీ పరీక్షలు షురూ

## వీ.సీ. ఆచార్య అల్లం శ్రీనివాసరావు అకస్మిక తనిఖీ

యోగి వేమన విశ్వవిద్యాలయం పరిధిలోని బీఏ, బీఎస్సీ, బీ.బీ.ఎ, బీ.సీ.ఎ ,బీకాం, బ్యాచిలర్ ఆఫ్ వొకేషనల్ 2,4,6 సెమిస్టర్ల పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షలకు 80 కళాశాల నుంచి 55 కేంద్రాలలో 25,892 మంది విద్యార్థులు రాస్తున్నారు. కడపలోని నాగార్జున మహిళా డిగ్రీ కళాశాల, స్పిరిట్స్ డిగ్రీ కళాశాల కేంద్రాల ను విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాస రావు , వై.వీ.యూ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఆచార్య కే.ఎస్వీ. కృష్ణారావు తనిఖీ చేశారు. వీసీ విద్యార్థుల హాల్ టికెట్ల ను ఎ . విద్యార్థుల కు ఏ అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ లకు సూచించారు. ఈ సందర్భంగా పరీక్షల నియంత్రణ అధికారి ఆశ్చర్య కేఎస్వి కృష్ణారావు మాట్లాడుతూ పరీక్షలు ఈనెల 24వ తేదీ వరకు ఉంటాయన్నారు. ఉపకులపతి ఆదేశాల మేరకు పరీక్షలలో ప్రతి కేంద్రానికి అబ్జర్వర్లను నియమించామని, అదనంగా



ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తాయన్నారు.

## హృదయ పేట గ్రామంలో బేల్దారి శాంతయ్య మృతి




**కలసపాడు, మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలంలోని లింగారెడ్డి పల్లి పంచాయతీ హృదయపేట గ్రామానికి చెందిన సగిలి శాంతయ్య అలియాస్ గుర్రయ్య గుండెలో నీరు చేరి నొప్పి రావడంతో తిరుపతి రుయా హాస్పిటల్ కు తీసుకెళ్లడం జరిగింది అక్కడే ట్రీట్మెంట్ జరుగుతున్నా సమయంలో నిన్నటిదిననా సాయంత్రం 5 గంటల సమయంలో మరణించడం జరిగింది. విషయం తెలుసు కున్న వెంటనే కలసపాడు ఎగువ సగిలేరు నీటి సంగం ప్రసెడెంట్ కొత్తపల్లి రంగారెడ్డి, బోయల్ల బాల వెంకటరెడ్డి టీడీపీ యువ నాయకులు స్వామి రంగారెడ్డి పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగింది.

## బ్రిడ్జి పై అటాచ్డ్ రబ్బర్లు వేయాలి



**జమ్మలమడుగు, మేజర్‌న్యూస్:** జమ్మలమడుగు నుండి ముద్దనూరు వెళ్లే బ్రిడ్జి పైన అటాచ్డ్ రబ్బర్లు లెకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. జమ్మలమడుగు నుండి ముదునూరుకు వెళ్లే మార్గంలో బ్రిడ్జిపై అటాచ్డ్‌గా 14 పల్లెలు సాగుతున్నాయి. అంతేకాకుండా భారీ వాహనాలు కూడా బ్రిడ్జిపై సాగుతున్నాయి. నిత్యం రోజు వందల సంఖ్యలలో వాహనాలు ప్రజలు ప్రయాణాలు సాగిస్తున్నారు. రోడ్డు మధ్యలో గుంతలకు ప్రజలు, వాహనందారులు ప్రమాదాలకు కూడా గురి అవుతున్నారు. రాత్రి సమయాలలో సమస్య మరింత తీవ్రంగా వుంది.గతంలో కుంగిపోవడంతో ప్రజలు రాకపోగులకు తీవ్ర అంతరాయం కలిగిన సంఘటనలు ఉన్నాయి. కావున అటువంటి సమస్యలు మళ్లీ పునరావడం కాకుండా ఉండాలంటే అధికారులు నిత్యం పర్యవేక్షణ చర్యలు చేపట్టాలి వాపోతున్నారు.ప్రజలకి అసౌకర్యంగా వున్న రోడ్డు కు అటాచ్డ్ రబ్బరు వేసి, మధ్య మధ్యలో రోడ్డు గుంతల పై మారమ్మతులు చేయాలనీ ప్రజలు కోరుతున్నారు.

## ఘనజీ వామృతం దుక్కిలో వేస్తే భూమికి మంచి పోషకాలు అందుతాయి



**కలసపాడు, మేజర్‌న్యూస్:** కలసపాడు మండలం చెన్నారెడ్డి పల్లె నందు సోమవారం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వచ్చి భారతి స్వయం సహాయక సభ్యురాలైన ఓబులాపురం రాధా భర్త జయ ప్రసాద్ భూమికి 200 కేజీల ఘనజీవామృతం తయారు చేయటం జరిగింది ఈ సందర్భంగా మోడల్ మేకర్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రసాయన ఎరువులు వాడటం వల్ల భూమిలో వానపాములు భూమికి పోషకాలు అందించే క్రిములు చనిపోతున్నాయని అందువల్ల ప్రతి ఒక్కరూ తమ పొలంలకు ప్రకృతి వ్యవసాయం పద్ధతిలో ఘనజీవామృతం తయారు చేసుకొని భూమిలో దుక్కిలో చల్లితే భూమిలో నత్రజని పెరిగి వాన పాములు అభివృద్ధి చెంది అధిక దిగుబడి వచ్చి తక్కువ పెట్టుబడి తో రైతుకి లాభం చేకూరుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎల్ టు జనార్దన్ రెడ్డి ఐసిఆర్‌పిలు మధుసూదన్ తిరుపాల్ రైతులు డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## దేశ వ్యాప్తంగా బి.సి. కుల గణన చేపట్టాలి



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ : కడప గ్రీవెన్స్ లో డిఆర్ఓ గారికి వినతిపత్రం అందజేస్తున్న బి.సి. యునైటెడ్ నేషనల్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు డి.యం.ఓబులేసు యాదవ్, ఆంధ్రప్రదేశ్ దళిత మిత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు కైపు రామాంజనేయులు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా జనాభాలో 60% పైగా వున్న బి.సి. కులాలు నేటికి వెనుకబాటు తనములో ఉన్నాయి. 1931వ సం?లో కుల గణన దేశవ్యాప్తంగా చేపట్టారని, అప్పటినుండి నేటి వరకు కుల గణన చేపట్టలేదన్నారు. అయితే ప్రస్తుతం ప్రభుత్వం కులాల వారీగా కుల గణన తక్షణం చేపట్టాలని మరియు రిజర్వేషన్లు అమలు చేయడం ద్వారా బి.సి. జనాభా సంఖ్య స్పష్టతతో పాటు సామాజిక, ఆర్థిక విద్యాపరమైన వెనుకబాటు తనాన్ని రూపు మాపే దిశగా ముందుకు వెల్లగలుగుతారు. కనుక కుల గణన చేపడితే జనాభా శాతం మరియు సామాజిక స్థితిగతులను ఖచ్చితంగా గుర్తించవచ్చు. తద్వారా అందరికి న్యాయమైన అవకాశాలు కల్పించడం జరుగుతుంది. ఈ నిర్ణయం సమాజములో సమానత్వాన్ని సామాజిక న్యాయం ఖచ్చితంగా జరుగుతుంది. బి.సి.ల రక్షణ చట్టం 33% మహిళా రిజర్వేషన్లలో బి.సి. మహిళల వాటా తేల్చాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే ప్రక్కన ఉన్న తెలంగాణ, తమిళనాడు, బిహార్ పలు రాష్ట్రాలల్లో కుల గణన చేపట్టారు. మన రాష్ట్రములో కూడా కుల గణన చేపట్టాలని రిజర్వేషన్లు అమలు జరిగేలా తగు చర్యలు తీసుకోవాలని బి.సి. యునైటెడ్ నేషనల్ ఫ్రంట్ డిమాండ్ చేస్తుందన్నారు.

## బద్వేల్ న్యాయవాదుల సంఘం ఆద్వర్యంలో నిరసన ర్యాలీ




**బద్వేల్ టౌన్, మేజర్‌న్యూస్ :** జమ్మూకాశ్మీర్‌లోని పహల్గాంలో 22 వ తెదీన పర్యాటకులపై కొంతమంది మతోన్మాత తీవ్రవాదులు దాడులు చేసి వారిని మతం అడిగి మరీ అత్యంత కిరాతకంగా చంపడాన్ని నిరసిస్తూ బద్వేలు న్యాయవాదులు మతోన్మాద తీవ్రవాద చర్యలకు వ్యతిరేకంగా సోమవారం ర్యాలీ చేసి నీరసన తెలియజేసారు. న్యాయవాదులు మాట్లాడుతు అమాయకపు పర్యాటకులను మతం అడిగి మరి 26 మందిని నిర్ధాక్షిణ్యంగా చంపడం చాల హేమమైన చర్యగా బావించారు. దీని దీని వెనుక పాకిస్థాన్ దేశం హస్తం ఉందని ఆధారాలు కూడా ఉన్నందున ఆ దేశానికి సరైన బుద్ధి చెప్పాలని. భారత ప్రభుత్వాన్ని కోరారు. భవిష్యత్‌లో ఇలాంటి పునరావృతం కాకుండా తీవ్రవాదంపై కఠిన నిర్ణయాలు తీసుకోవలసిన సమయం ఆసన్నమైంది. తీవ్రవాదంపై భారత దేశ ప్రభుత్వం తీసుకొనే ఏ చర్యకైనా భారత దేశ ప్రజల సంపూర్ణ మద్దతు ప్రభుత్వానికి ఉంటుంది అని తెలిపారు. తీవ్రవాదుల చేతుల్లో ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటంబాలకు ప్రగాఢ సానుభూతని తెలియజేసారు. ఈ నీరసనలో న్యాయ వాదుల సంఘం ప్రెసిడెంట్ డివిఎస్ఆర్ కృష్ణ, జనరల్ సెక్రెటరీ యు. మురళి క్రిష్ణ, సీనియర్ న్యాయ వాదులు. డి. బ్రహ్మారెడ్డి. పి. రాజేశ్వరరావు. పి.ప్రదీప్ కుమార్ పవార్, ఇ.సి. ఓబుల్ రెడ్డి, వి. సూర్య నారాయణరెడ్డి, టి. సురేష్ బాబు, టి..శ్రీదర్ నాయుడు, బొల్లు బాస్కర్, దామోదర్, పోలు ప్రవీన్, పోలు రేవంత్, నూతి శ్రీనివాసులు, రమణా రెడ్డి, విజయ్ కుమార్, రాజ్ కుమార్, జె. సుబ్బరాయుడు మరియు ఇతర న్యాయవదులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగాన్ని రక్షించేందుకు 'సంవిధాన్ బచావో అభియాన్'ను విజయవంతం చేద్దాం



**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** అహ్మదాబాద్‌లో జరిగిన ఏఐసీసీ సమావేశం మరియు బెల్గావిలో నిర్వహించిన విస్తృతీకృత సీడబ్ల్యూసీ సమావేశం నిర్ణయం ప్రకారం, భారత రాజ్యాంగాన్ని రక్షించేందుకు "సంవిధాన్ బచావో అభియాన్" పేరుతో 40 రోజుల పాటు కొనసాగే జాతీయ స్థాయి ప్రత్యేక ప్రచారాన్ని ప్రారంభించాల్సిన అవసరాన్ని మళ్లీ పునరుద్ఘాటించారు.ఈ నేపథ్యంలో, రాబోయే 40 రోజులలో వైఎస్సార్ కడప జిల్లాలో చేపట్టబోయే కార్యాచరణ ప్రణాళికను రూపొందించాల్సిన అవసరం ఉంది. ఈ లక్ష్యంతో, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి విజయ జ్యోతి నాయకత్వంలో మంగళవారం ఉదయం 11 గంటలకు కడప డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ కార్యాలయం (ఇందిరా భవన్) లో సమావేశం ఏర్పాటు చేయబడింది. జిల్లా కాంగ్రెస్ కమిటీ నాయకులు, ఫ్రంటల్ ఆర్గనైజేషన్ల నాయకులు, విభాగాల ఇన్‌చార్జులు, మహిళా సంఘాలు, మైనారిటీ నాయకులు తప్పనిసరిగా ఈ సమావేశానికి హాజరుకా వాలని కొరారు.


## 12వ పీఆర్సీ ఛైర్మన్ ను తక్షణమే నియమించాలి




**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** 12వ వేతన సవరణ సంఘానికి (పీఆర్సీ) తక్షణమే ఛైర్మన్ ను నియమించాలని యూటీఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షుడు కె.సురేష్ కుమార్ డిమాండ్ చేశారు. కడప నగరంలోని యుటిఎఫ్ భవన్‌లో సోమవారం ఉదయం జరిగిన ఆ సంఘ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్షణమే పీఆర్సీ కమిషన్ ను నియమిస్తామని, సకాలంలో డిఏలు ఇస్తామని, పెండింగ్ బకాయిలను చెల్లిస్తామని హామీలు గుప్పించి, తీరా అధికారంలోకి వచ్చాక హామీలను విస్మరించారని ఆరోపించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది మాసాలు పూర్తవుతున్నా ఇప్పటికీ 12వ పీఆర్సీ ఛైర్మన్ ను నియమించకపోవడం దారుణమన్నారు. 12వ పీఆర్సీ ఛైర్మన్ ను నియమించి, విధి విధానాలను రూపొందించి, సంఘాలతో చర్చలు జరిపి ఐఆర్ ప్రకటించి అమలు చేసేందుకు మరింత జాప్యం నెలకొనే పరిస్థితులు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావలసిన మూడు డిఏలు ఇప్పటికీ చెల్లించలేదని, మరొక డీఏ జూలైకి రాబోతుందని, ఇప్పటికైనా డిఏ లను తక్షణం చెల్లించాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలను రోడ్ మ్యాప్ ప్రకటించి, పూర్తిస్థాయిలో చెల్లింపులు చేపట్టకుండా కేవలం 7500 కోట్లు మాత్రమే చెల్లించి, మిగతా 25 వేలకోట్ల బకాయిల చెల్లింపులపై స్పష్టత ఇవ్వకపోవడం తగదన్నారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం 2017లో ఇచ్చిన మెమో 57ని ఇంత వరకు అమలు చేయకపోవడం పట్ల తీవ్ర ఉద్యోగ, ఉపాధ్యాయుల్లో వ్యతిరేకత నెలకొని ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్రవ్యాప్తంగా యూటీఎఫ్ ఉద్యమ కార్యాచరణ తీసుకుంటుందని హెచ్చరించారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు బి.లక్ష్మీ రాజా, ఎన్.నవ కోటేశ్వరరావులు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు విద్యారంగ వినాశకారి అయిన 117 జీవోను రద్దు చేస్తామని ప్రకటించిన కూటమి ప్రభుత్వం, జీవోను బేషరతుగా రద్దు చేయకుండా, ప్రత్యామ్నాయ విధానం పేరుతో కాలయాపన చేస్తున్నారన్నారు. మోడల్ ప్రైమరీ స్కూల్స్ ను ప్రవేశపెట్టే పేరుతో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రాథమిక పాఠశాలలను మూసి వేస్తున్నారని ఆరోపించారు. విలీన విద్య పేరుతో ఊరి బడి దూరమైతే పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి గ్రామ పంచాయతీకి ఒక మోడల్ ప్రాథమిక పాఠశాలలను అన్ని హంగులతో ఏర్పాటు చేయాలని, మిగిలిన ప్రాథమికపాఠశాలలను యధాతథంగా కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. 60 మంది విద్యార్థులు దాటిన ప్రాథమికోన్నత పాఠశాలలను హైస్కూళ్లుగా అప్ గ్రేడ్ చేసి, మిగిలిన యూపీ పాఠశాలను యధావిధిగా కొనసాగించాలని కోరారు. ఉన్నత పాఠశాలల్లో సమాంతర మీడియాలను కొనసాగిస్తూ ప్లస్ 2 పాఠశాలలను యథాతథంగా కొనసాగించాలన్నారు. ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్, జిపిఎస్ విధానాలను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు.

## ప్రారంభమైన విగ్రహ ప్రతిష్ట పూజలు

### ప్రధాన దేవత కలశ స్థాపనలు



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** ఆలయపునః ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో భాగంగా గోపాయపల్లిలో గ్రామంలో సోమవారం గణపతి పూజ పుణ్యాహవాచనం ప్రధాన దేవతా కలశ స్థాపనలు నిర్వహించారు ఉదయం నుండే బ్రహ్మశ్రీ వేదమూర్తులు కైపా నాగ వెంకట ఆనంద కుమార్ శర్మ ఆచార్యత్వంలో పునః ప్రతిష్ట పూజలు ఘనంగా కొనసాగాయి యాగశాల ప్రవేశం మాతృక పూజ పంచగవ్య మహా మంగళారతి నిర్వహించారు సాయంత్రం అంకురార్పణ అగ్ని ప్రతిష్టాపన దీక్ష హెూమం జలాధివాసం జపములు వేద స్వస్తి తీర్థ ప్రసాద కార్యక్రమాలు జరిగాయి

## సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాలవికాస కేంద్రాల వార్షికోత్సవం



**చాపాడు మేజర్‌న్యూస్ :** సమరసత సేవా ఫౌండేషన్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో బాలవికాస కేంద్రాల వార్షికోత్సవం శ్రీవీరభద్ర స్వామి సన్నిధి అల్లాడుపల్లి టెంపుల్ వద్ద ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ వీరజానంద స్వామి మాట్లాడుతూ పహల్గాం దారుణానికి కారణమైన క్రూర మనస్తత్వం కల యువకులు తయారు కావడానికి కారణం వారిలో సంస్కారవంతమైనటువంటి విద్యను అందించకపోవడమే కారణమని వారి తల్లిదండ్రులు వారి పట్ల జాగ్రత్త వహించకపోవడం వల్లనే మత చాందస్తవాదము క్రూరత్వము వారిలో ఏర్పడిందని అటువంటి పిల్లలు తయారు కాకూడదనీ సమరసతసేవా ఫౌండేషన్ గ్రామీణ ప్రాంతాల్లోని ఎస్సీ ఎస్టీ మత్స్యకార కాలనీలో అనేక దేవాలయ నిర్మాణాలు చేసి ప్రతి దేవాలయం వద్ద ఒక బాల వికాస కేంద్రాన్ని నడిపి దానిద్వారా పిల్లలలో మన ధర్మాన్ని వారికి సంస్కారవంతమైన విద్యను నేర్పి మన ధర్మానికి సంబంధించిన విషయాలు నేర్పడం వల్ల వారిలో సామాజిక మరియు ఆధ్యాత్మిక భావాలను పెంపొందించి సచ్చీలుగా చేరమే లక్ష్యంగా చేసుకొని నిర్వహిస్తుందని ఇటువంటి మంచి కార్యం చేయడం వల్ల ఆయా గ్రామాలలో పిల్లలలో సత్ప్రవర్తన పెద్దలపట్ల గౌరవము సమాజం పట్ల విధేయత దేశం పట్ల భక్తి పెరుగుతుందని ఈ సంస్కార కేంద్రాలు నడపడం వల్ల మన జీవితాలు మార్చుకోవచ్చని తెలియజేశారు. సమాజంలో ఈరోజు తల్లిదండ్రులను పోషించే దానికి కూడా ఇష్టపడని పిల్లలు తయారవుతున్నారని వాటిని నిర్మూలించడానికి సమరసత సేవా ఫౌండేషన్ ఏర్పాటు చేసిన బాలవికాస కేంద్రాలు ఎంతో తోడ్పడుతాయన్నారు. తల్లిదండ్రుల పట్ల సమాజం పట్ల గౌరవాన్ని పిల్లలు నిజాయితీని పెంపొందిస్తాయని తెలియజేశారు, సమరసత సేవా ఫౌండేషన్ జిల్లా కోకన్వీనర్ నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు ఎనిమిది వందల ఇరవై దేవాలయాలను సమరస్తా సేవా ఫౌండేషన్ నిర్మాణం చేసిందని అందులో 420 దేవాలయాల దగ్గర సమరత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో దిగ్విజయంగా కొనసాగింది. బాలవికాస కేంద్రంలోని బాల బాలికలు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. అనేక జాతీయాలు భక్తి పాటలు పద్యాలు సూక్తులు వారి మాటల్లో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమరసత సేవా ఫౌండేషన్ ప్రాంత సహసం యోజక్ శ్రీ ఈశ్వరయ్య, మైదుకూరు శ్రీ ఓంకార రమణానంద స్వామి, చాపాడు మండలాధ్యక్షులు లక్ష్మయ్య, అల్లారుపల్లె సర్పంచ్ గోసుల కిషోర్ కుమార్ రెడ్డి,ఎం యల్ ఎన్ ఇన్ఫ్రాడెవలపర్స్ ఎండి పెరుగు వీరనారాయణ యాదవ్. రాజువారి పేట వెన్నపూస కిషోర్ కుమార్ రెడ్డి, వి. ఆర్. కాలేజ్ కరస్పాండెంట్ వెంకట్రాముడు, దొంతు సుబ్రహ్మణ్యం, ప్రెసిడెంట్ ఆర్యవైశ్య కళ్యాణమండపం, చాపాడు మండల కన్వీనర్ సుబ్బరాయుడు మరియు చాపాడు మండలం నుండి అనేక మంది పెద్దలు పాల్గొన్నారు, 13 బాలవికాస కేంద్రం నుండి వచ్చిన మాతాజీలకు పసుపు కుంకుమ చీర జాకెట్ తో రేణుకా దేవిని సత్కరించారు. బాల బాలికలకు ఆటల పోటీలలో కవితలలో ప్రైజులు ఇచ్చి పంపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఆధ్యాత్మికవేత్తలు పిల్లలు మహిళలు పాల్గొన్నారు.


## వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ



**చెన్నూరు, మేజర్‌న్యూస్:** రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న వ్యవసాయ పరికరాలను చెన్నూరులో వ్యవసాయ అధికారిని కె.శ్రీదేవి రైతులకు చెక్కల గొర్రులు,విత్తనాల గొర్రులు,టిల్లర్, స్ప్రేయర్లను సోమవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటిగా చేసేందుకు పంటల దిగుబడిని పెంచేందుకు ప్రభుత్వం సబ్సిడీతో పరికరాలు అందజేస్తుందని తెలిపారు. రోటవేటర్,టిల్లర్ విత్తనపు గొర్రు,ఈనాడు గొర్రు,9 చెక్కల గొర్రు,బ్యాటరీ స్ప్రేయర్, పవర్ స్ప్రేయర్ (హెూండా ఇంజన్‌తో) వంటి పరికరాలపై కూడా కల్పిస్తుందని చెప్పారు.కావున అర్హత కలిగిన రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.మరిన్ని వివరాలకు కొరకు రైతులు దగ్గరలోని రైతు సేవ కేంద్రాలను సంప్రదించవలసినదిగా కోరారు.


# వేసవి విజ్ఞాన తరగతులు ప్రారంభం

### కార్యదర్శి యస్. అమీరుద్దీన్



**కడప సిటీ, మేజర్‌న్యూస్ :** కడప జిల్లా కేంద్ర గ్రంధాలయ ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా వేసవి వినోదం కార్యక్రమాల్ని ఈరోజు కొండాయపల్లె లో వున్న జిల్లా కేంద్ర గ్రంధాలయంలో ప్రారంభించడమైనది . జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి అమీరుద్దీన్ గారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రారంభ ఉపన్యాసం చేస్తూ విద్యార్థులను గ్రంధాలయాలకు వచ్చు వారిలో పఠనాశక్తిని పెంపెందించుటకు , వారిలోని సృజనాత్మకతను పెంపొందించుకు మన ప్రభుత్వం ఈ కార్యక్రమానికి రూపకల్పన చేయగా మన జిల్లాలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని ఈ అవకాశాన్ని కడప జిల్లా లోని విద్యార్థులందరూ గ్రంధాలయాలోని ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని అన్నారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు దేవదత్తం మాట్లాడుతూ వేసవి సెలవులను ఎలా వినియోగించుకోవాలనే అంశము మీద వేసవి వినోదాల పేరుతో ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం సంతోకరమన్నారు . గత 9 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈ క్యాంపు కు జనవిజ్ఞాన వేదిక రీసోర్సుపర్సన్స్ అందిసున్న సేవలు ఈ సంవత్సరం నిర్వహించబోయే వేసవినోద కార్యక్రమానికి కూడా జన విజ్ఞాన వేదిక రిసోర్స్ పర్సన్స్ పాల్గొని విజయవంతం చేయుటకు మా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు అదేవిధంగా విద్యార్థులందరూ పాల్గొని డ్రాయింగ్, డాన్స్,ఒరిగామి, కథలు, బుక్ రీడింగ్, పర్సనాలిటీ డెవలప్మెంట్ మొదలైన అంశాలన్నిటిలో ప్రాథమిక అంశాలు పొందాలని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు సమీర్ భాషా గారు మీ రిసోర్స్ పర్సన్ రంగనాయకులు గారు అదేవిధంగా పర్సనాలిటీ డెవలప్మెంట్ నిపుణులు కీర్తి కుమార్ గారు, డ్రీల్ టీచర్ భారతి మేడం గ్రంధాలయ సిబ్బంది ఉప గ్రంథాలయాధికారి ఇ. పవన్ కుమార్, బాబ్జి, నవాబ్ జాన్, సురేష్, జేమ్స్,రాంప్రతాప్, రమణ, సుబ్బమ్మ, విద్యార్థులు, వారి తల్లితండ్రులు, తదితరులు తదితరులు పాల్గొని ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


## శిక్షణా తరగతులకు హాజరైన జిల్లా వైసీపీ నేతలు



**కడప ప్రతినిధి - మేజర్‌న్యూస్ :** వైసీపీ ప్రక్షాళన మొదలైంది. అధినేత వైఎస్ జగన్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. అందులో భాగంగా పార్టీ శ్రేణులను సిద్ధం చేస్తున్నారు. అన్ని స్థాయిల్లో శిక్షణా కార్యక్రమాలు ప్రారంభించారు. సోమవారం విజయవాడ తాడేపల్లి లో వైస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధుల శిక్షణా తరగతులను నిర్వహించారు. కడప జిల్లా నుండి ఇందిరెడ్డి శంకర్ రెడ్డి (కమలాపురం), జయచంద్రారెడ్డి (కడప), రామసుబ్బారెడ్డి (బద్వేల్ ) హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ కీలక నేతలు పలు సూచనలు చేశారు. అనంతరం ఇందిరెడ్డి శంకర్ రెడ్డి మాట్లాడుతూ. పార్టీ బలోపేతానికి అధిష్టానం పలు కీలక ఆదేశాలు.. సూచనలు చేశారని తెలిపారు. వాటిని పాటించి పార్టీని క్షేత్ర స్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని శంకర్ రెడ్డి తెలిపారు.

## లాప్రోస్కోపిక్ ద్వారా కిడ్నీ శస్త్ర చికిత్స విజయవంతం

### కుడికిడ్నీలో రాయిని తొలగించిన డాక్టర్ ఆలమూరు రమేష్



**పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్ :** కడప జిల్లా కాశినాయన మండలం బాలరాజు పల్లెకు చెందిన నరసమ్మ అను మహిళకు కిడ్నీకి పూర్తిస్థాయిలో రక్త ప్రసరణ జరగకుండా చాలా ఇబ్బంది పడేది. ఆదివారం పోరుమామిళ్ల పట్టణంలోని ఓఎల్ఎఫ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో విశాఖపట్టణానికి చెందిన ప్రముఖ క్యాన్సర్ డాక్టర్ ఆలమూరి రమేష్ లాప్రోస్కోపిక్ ద్వారా ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేసి అందరి మన్ననలు పొందాడు. కుడికిడ్నీలో వున్న పెద్దరాయిని తొలగించి కిడ్నీ పని తీరు సాధారణ స్థితికి తీసుకువచ్చేల చేసి జిల్లాలో వైద్య రంగం తనవైపు చూసేలా చేసుకున్నాడు. ఈ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యం సోమవారం విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆంకో సర్జన్ డాక్టర్ రమేష్ మాట్లాడుతూ చాలా క్లిష్టమైన ఆపరేషన్ ను ఓఎల్ఎఫ్ ఆసుపత్రి సహకారంతో కేవలం రెండు గంటల్లో పూర్తి చేశామని, పేషంట్ ప్రస్తుతం పూర్తిగా కోలుకున్నారని, మంగళవారం డిశ్చార్జ్ చేస్తామన్నారు. భవిష్యత్ లో ఆమె రోజువారీ దైనందిన కార్యక్రమాలు అన్నీ యధావిధిగా చేసుకోవచ్చని, ఎలాంటి ఇబ్బందులు రావని తెలిపారు. చాలా తక్కువ ఖర్చుతో ఆపరేషన్ పూర్తి చేశామన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులకు ఏ మాత్రం తగ్గకుండా పట్టణంలోని ఓఎల్ఎఫ్ ఆసుపత్రి అన్ని విధాలుగా (ఇన్ఫ్రాస్ట్రక్చర్) పరికరాలు, వసతులు కలిగి ఉండడం గొప్ప విషయం అన్నారు. డాక్టర్ రమేష్ పోరుమామిళ్ల పట్టణవాసి, ప్రస్తుతం విశాఖపట్టణంలో ఆంకో సర్జన్ గా వైద్య సేవలు అందిస్తున్నారు. కడప జిల్లా మంగంపేట బై రైటీస్ లో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా పని చేసి రిటైర్డ్ అయిన ఆలమూరి వెంకటస్వామి రెండవ కుమారుడు డాక్టర్ రమేష్ స్వంత ఊరి మీద ప్రేమతో చారిటీ గా పని చేయడం జరుగుతోంది. రోగి తరపున బంధువులు మాట్లాడుతూ నెల్లూరు, కర్నూల్, కడప ప్రాంతాలు తిరిగి ఎంతో డబ్బు నష్టపోయామని, సమయం వృధా అయ్యిందన్నారు. చివరికి ఓఎల్ఎఫ్ ఆసుపత్రిలో మాకు మంచి జరిగిందని ఆసుపత్రి డాక్టర్లకు, డాక్టర్ రమేష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ డాక్టర్ స్టెల్లా, సిస్టర్ రజిని, డాక్టర్ మెల్విన్, రోగి నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత కుట్టు మిషన్ ట్రైనింగ్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి



**కమలాపురం, మేజర్‌న్యూస్ :** కమలాపురం నగర పంచాయతీ పరిధిలోని రెండవ సచివాలయం పరిధిలో ఏర్పాటుచేసిన బీసీ మహిళల కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలకు ట్రైనింగ్ తర్వాత ఉచితముగా కుట్టుమిషన్లు. ఇలాంటివి మహిళలకు చేయూత నిస్తూ ఉపాధికి పెద్దపీట వేసింది తెలుగుదేశం ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు నిధులు సహాయం చేస్తూ కుటుంబంలో చిన్న వ్యాపారాలు చేసుకునేలా మహిళలకు అండగా నిలుస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథం, సచివాలయ సిబ్బంది,టిడిపి నాయకులు మహిళలు పాల్గొన్నారు.